ప్రజాశక్తి

Vol. 2, no. 20

(May. 26, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 20

(May. 26, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0

PRAJASAKTI

Regd. No. M. 44[illegible]

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తమ్మెల వెంకటరామయ్య
చండ్ర పాటి వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీగా
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 26-5-43 బెజవాడ | సంచిక 20

రాయలసీమ కరువుబాధితులకు సహాయం

రాయలసీమ ప్రజలు కరువువల్లపడే బాధలు వింటే, కరువు కరుక్కుపోతుంది. పైర్లన్నీ ఎండి పోయాయి. తినడానికి తిండిలేదు. కట్టడానికి గుడ్డ లేదు. రోగంవస్తే మందులులేవు. పనిచేసుకుని బ్రతుకుదామా అంటే, రిలీఫ్ సెంటర్లలో కూలి, పని [illegible] మూడణాలు. ఈరబ్బుతో కుటుంబ పోషణ ఎంత దుస్సాధ్యమో ఊహించుకోవచ్చు. వందల [illegible] స్త్రీపురుషులు శిశువుల్ని చంకబెట్టు [illegible] నడిచి, రిలీఫ్ సెంటర్లకు వస్తుంటే, ఆదృశ్యం ఎంతటి కఠిన హృదయాన్నయినా కరిగిం [illegible].

పనిచేసే ప్రదేశాలలో బిడ్డలకు పాలు ఉండవు. వెక్కి వెక్కి యేడుస్తూవుంటే, ఓదార్చేతల్లి దగ్గర ఉండదు.

రాయలసీమ రోజురోజుకూ ప్రజల జీవితం దుర్భర [illegible] భార్యాబిడ్డల బాధలు చూడ [illegible] ఆత్మహత్యలకు దిగుతున్నారు ప్రాణాలకు తెగించి, చేయరాని పనులు చేస్తున్నారు.

ప్రభుత్వాధికారులు కరువునివారణకు ప్రజల సహకారం తీసుకొంటున్నారా? అంటే, ఏ ఒకటి రెండు [illegible] తప్ప, తీసుకోవడంలేదనే చెప్పాలి. చాలి [illegible] రిలీఫ్ సెంటర్లు లేవు. ఉన్నవాటిలో సరియైన ఏర్పాట్లు లేవు.

తమ సోదరరైతులు, కూలీలు, పడే యీ బాధలు [illegible] ఇతరజిల్లాల ప్రజలు వారి సహాయార్థం నిధులు [illegible] పంపుతున్నారు. పొరుగింటిలో ఆపద సంభవిస్తే, ఏ కుటుంబీకుడు సహాయం చేయడు? ఈనెల 10 వ తేదీని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం "రాయలసీమ కరువునివారణ దినం"గా జరుపవలసిందని యిచ్చిన ఆదేశం ప్రకారం, అనేకచోట్ల సభలు, [illegible] ప్రారంభమయాయి. రైతుసంఘ ప్రచారకులు, కూలీసంఘ ప్రచారకులు, యువకులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, రాయలసీమ ప్రజల ప్రాణాల్ని రక్షించడానికి ధనం, వగైరా వసూలుచేస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా

వత్తేశ్వరం అనేగ్రామం (తాడేపల్లిగూడెం తాలూకా)లో 10 వ తేదీని పార్టీసభ్యులు ఇంటింటికి తిరిగి, 120 యిళ్ళవద్ద మొత్తం రు 7-8-0 నగదు, 3 [illegible] బస్తాల బియ్యం, వసూలుచేశారు. ఈ వసూళ్ళు అన్నీ స్త్రీలనుండి వచ్చినవే.

పోతుమూరు గ్రామంలో, సాధువులు, బుడబుక్కలు, వేషాల వీధిగాయకులు, గొల్లలు, కోయలు, మొదలయిన చిత్రవిచిత్ర వేషాలతోనూ, బుర్రకథల ద్వారాను, స్థానిక కార్యకర్తలు ప్రచారంచేసి, కరువు నివారణ నిధికి రొఖ్ఖం రు 52-4-0, బియ్యం 128 శేర్లు, బట్టలు 79, వసూలుచేశారు. వీటిలో 8 వంట్లాములూ, 4 చీరలు అమ్మగా వచ్చిన సొమ్ము రు 53-0-0 ఇదిగాక, యింటింటికీ వెళ్ళి వసూలు చేసిన మొత్తం రు 33-8-0.

పోతునూరులో కొమ్మారెడ్డి రాజా రామమోహనరావుగారి వివాహసందర్భంలో రు 245-0-0 కరువు నివారణ నిధికి వసూలుచేయబడింది.

వల్లెలమూడి గ్రామంలో రైతు వ్రిదారకులు యింటింటికి తిరిగి, రొఖ్ఖం రు. 6, బియ్యం 40 శేర్లు, 27 బట్టలు వసూలు చేశారు.

తణుకు తాలూకా పొలమూరు గ్రామంలో వసూలైన రు 92-2-0 తో బాటు 4 మందుకుప్పెలు కూడా వచ్చాయి.

భీమవరం తాలూకాలో ఎంపగండి, కాళ్ళకూరు గ్రామాలలో రు 20 వసూలయింది.

నాయుడుగూడెం గ్రామంలో 10 తేదీని స్థానిక ప్రచారకులు ఇంటింటికి తిరిగి 40 శేర్ల బియ్యం, 28 బట్టలు 8 రు రొఖ్ఖం వసూలుచేశారు.

ఇవిగాక వివాహ సందర్భాలలో, తాడేపల్లిగూడెం తాలూకా చిన నింద్రకొలను గ్రామంలో రు. 10, భీమవరం తాలూకా కోపల్లిలో రు. 4 దుంపగడపలో రు. 2, గొల్లలకోడేరులో రు. 2, నర్సాపురం తాలూకా పోడూరులో రు. 6, వసూలయింది.

కృష్ణాజిల్లా

ఆత్కూరుగ్రామంలో అందరికంటె వ్యవసాయ కూలీలు కరువునివారణ నిధికి ఎంతో ఆదుర్దాతో సహాయం చేస్తున్నారు. రూపాయకు 4 శేర్లుచొప్పున కొన్న బియ్యంలో, అర్ధశేరు చొప్పున నిధికి యిచ్చారు. రాయలసీమ ప్రజల బాధల్ని వర్ణిస్తూంటె కూలీలు చేతులతో బియ్యం తీసుకువచ్చి యిచ్చారు. "మీరు పుణ్యకార్యం చేస్తున్నారు నాయనా; మాతున్నదాన్లో మేముకూడ ఇస్తాము. ఇప్పుడు రాయలసీమ వాళ్ళను రక్షింప పూనుకున్న మీరు, రేపు మమ్మల్నికూడా రక్షిస్తారు." అంది ఒక కూలి స్త్రీ.

10 వ తేదీరాత్రి 9 గంటలకు ఆత్కూరు గ్రామ మహిళాసంఘంవారు పుట్టగుంట వెంకటరత్నమ్మగారి అధ్యక్షతక్రింద ప్రత్యేక సమావేశము జరిపిరి. ఈ సమావేశములో 'రాయలసీమకరువునుగురించి, మహిళల కర్తవ్యము' అను విషయమును చర్చించి, తదుపరి మహిళాసంఘము తరపునకూడా రాయలసీమ ప్రజలకు తోడ్పడుటకు, పని చేయుటకుతీర్మానించింది.

ఇప్పటికి 30 మానికలు బియ్యము, రు 10 ధనము, వసూలైనది. (షుమారు)

సనాదిపాడు నివాసు, రామానగరంలో జరిగిన ఒక కాంగ్రేస్ వివాహ సందర్భంలో వధూవరుల వద్ద రు. 15, ప్రజలవద్ద రు 12-12-0, వసూలైంది.

గుంటూరుజిల్లా

10 వ తేదీని రేపల్లెలో 4 దళాలు ఇంటింటికి తిరిగి, 10 గ్రూపు మీటింగులు జరిపి, రొఖ్ఖం రు 57 బట్టలు 99 రూపాయిల విలువగలవి, వసూలుచేశారు.

బాపట్లలో శ్రీ నూతలపాటి రంగయ్యగారి అధ్యక్షతను 10 తేది జరిగిన బహిరంగసభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు పట్టణ యువజన, విద్యార్థి, కమ్యూనిస్టు కమిటీల తరపున కరువునిధికి రొఖ్ఖం 16 రూపాయిల బియ్యం 20 మానికలు. బట్టలు రు 24 విలువ కలవి తమిదలు 2 మానికలు, వసూలుచేశారు.

నెల్లూరు జిల్లా

10 వ తేదీ వెంకటగిరి తాలూకా సంఘం [illegible] నాయుడుపల్లి, యాతలూరు గ్రామాలలో [illegible] సభలు, గ్రూపుసమావేశాలు జరిపి, మొత్తం [illegible] వసూలుచేశారు. పంఘంసభకు ఎ. రోశయ్యగారు, యాతలూరు సభకు పువ్వరపల్లి సర్పారెడ్డిగారు [illegible] లు.

ఈవిధంగా ప్రజలు రాయలసీమ బాధితుల [illegible] ర్థం విరాళాలు యిస్తూన్నందుకు, ప్రచారకులు [illegible] కళాసైపుణ్యాన్ని ప్రదర్శించుతూన్నందుకు, [illegible] వారి వందనాలు కాని, యీ వసూళ్ళు ఏమాత్రమూ సరిపోవు. ఇంకా విరివిగా కరువునివారణ నిధికి సహాయం చేయవలసి యున్నది.

కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించండి!

దేశభక్తులకు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

★

శ్రీయుత ఎస్. సత్యమూర్తిగారు మరణించుటవల్ల, ఢిల్లీ కేంద్రశాసనసభా సభ్యత్వానికి ఖాళీ ఏర్పడింది. మద్రాసు నియోజక వర్గం తరపున యిద్దరు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వారిలో ఒకరు శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారు, కాంగ్రెసు సేవలో అరితేరిన వృద్ధు. శ్రీనాయుడుగారు పోటీలో తప్పక గెలువవలసియున్నది.

ఈఎన్నికలో కాంగ్రెసు సంస్థ తరపున అభ్యర్థిని నిలబెట్టాలా? లేక, రంగయ్యనాయుడుగారి స్థానే మరొకరు నిలువవలసిందా? అనేది ఈరోజున సమస్య కాదు. కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టడం విషయంలోను అభ్యర్థిని నియమించడం విషయంలోను, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు జైళ్ళనుండి తమ ఆమోదాన్ని తెలియజేసియున్నారు. కాబట్టి, యీ విషయాన్ని గురించి తర్జన భర్జనలు అనవసరం, అప్రస్తుతం.

ఈ రోజున దేశంలో రాజకీయ సంక్షోభం, ఆహార పదార్థాల సమస్య, ఎంతక్లిష్ట దశకు వచ్చాయో అందరికీ తెలుసు పరిస్థితుల్ని ఈవిధంగా గాలికి విడచిపెడితే, దేశం దగ్ధం కావడానికి మార్గం చూపినవారమవుతాం; మన ప్రజలుపడే బాధలను నిర్లక్ష్యంతో చూస్తూ పూరుకున్నవారవుతాం జాతీయ ప్రభుత్వం ఒక్కటే ప్రజల్ని విదేశ దండయాత్రలనుండి, దేశంలోని అల్లకల్లోలం నుండి, కాపాడగలదనే యదార్థాన్ని యీ రోజున అందరూ అంగీకరిస్తున్నారు. అయితే కాంగ్రెస్ లేని జాతీయప్రభుత్వం జాతీయ ప్రభుత్వమేకాదు. నిరంకుశాధికారవర్గం మన జాతీయనాయకుల్ని జైళ్ళలో నిర్బంధించి, ఒక్క అడుగుకూడా ముందుకు వేయ్యడంలేదు. మన దేశాన్ని మనం రక్షించాలంటే, మన నాయకుల్ని విడుదల చేయించుకోవాలి. ప్రజలఐక్యత ఒక్కటే యిందుకు మార్గం

ఈ యెన్నికయొక్క ప్రాధాన్యత యిందులోనే వుంది. ప్రభుత్వం, తాను కాంగ్రెసుసంస్థను అణచివేసినట్లు భావించుతోంది, ఇ తకంటె సత్యదూరం మరొకటి ఉండబోదు ప్రజ అందరూ కాంగ్రెసు సంస్థ వెనుక ఉన్నారని రుజువు చేయవలసి యున్నది. ఇందుకు కాంగ్రెసు అభ్యర్థిని సంపూర్ణంగా బలపరచి, గెలిపించాలి పానిస్టుల్ని పాదోండానికి కాంగ్రెసు కంకణం కట్టుకొంది. జాతీయప్రభుత్వంద్వారా జాతీయ రక్షణ జరిగి తీరాలని నిశ్చయించింది. గాంధీజీ యీ విషయాన్ని గురించి స్పష్టంగా తెలియజేశారు అంతే కాదు. దేశరక్షణకు భంగం వాటిల్లే విధ్వంసక చర్యలతో కాంగ్రెసు కెట్టి సంబంధంలేదని గాంధీజీ స్పష్టం చేశారు కాబట్టి, కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించడం అంటే అర్థం, కాంగ్రెసుసంస్థ యీ రోజున ఏ ఆశయాలకై నిలబడియుందో, ఆ ఆశయాన్ని గెలిపించడం అన్నమాట; మననాయకుల్ని బంధించియున్న అభివృద్ధి నిరోధకశక్తుల్ని ఓడించడం అన్నమాట. ఇదే నేడు దేశభక్తులయెదుటఉన్న సమస్య. కాంగ్రెసు అభ్యర్థికి స్థానంయిస్తూ ఇతర అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోవడం వారి దేశభక్తిని తెలియజేస్తుంది. కాని, జస్టిస్ పార్టీ అభ్యర్థి తన పోటీని వదలుకోలేదు భారతకమ్యూనిస్టుపార్టీయొక్క ఆంధ్ర, తమిళ, రాష్ట్రకమిటీల తరపున మద్రాసు నగరవాసులకు మావిజ్ఞప్తి ఏమంటే, ఎన్నికలో శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారికి బ్రహ్మాండమయిన విజయం లభించేలాగు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి.

ఇట్లు,
చండ్ర రాజేశ్వరరావు
ఎం. ఆర్. వెంకట్రామన్
(కార్యదర్శులు)
భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర, తమిళ, రాష్ట్ర కమిటీలు,

ప్రజాశక్తి

బుధవారం 26-5-1943

ట్యునీషియా విజయం

ట్యునీషియాలో ఫాసిస్టుల ఓటమిని స్వాతంత్ర్యం గోరే ప్రపంచ ప్రజలంతా హర్షించుతారు. 2 లక్షలకు పైగా శత్రు సైన్యాలను, సేనానులతోసహా, మిత్రసైన్యాలు ఖైదీలుగా పట్టుకొన్నాయి. స్టాలిన్‌గ్రాడ్‌లో నాజీల అపజయం తరువాత యిదే ఫాసిస్టులకు తీవ్రమైనదెబ్బ. ఆరకత్తెర వ్యూహంద్వారా ఒక మొనకాకసస్‌నుంచి. రెండోమొన యీజిప్టునుంచి చీల్చుకొని, భారతదేశంపైకివచ్చి జపాన్ సైన్యాలతో కలవాలనీ, పూర్వార్ధగోళాన్నంతనూ చుట్టుముట్టాలనీ, ఫాసిస్టు దుండగీడులయెత్తు. కాకసస్‌నుండి త్రోసుకురావాలనిచూచిన శత్రుమొనను, రెడ్‌ఆర్మీ స్టాలిన్‌గ్రాడ్ యుద్ధంలో చావుదెబ్బగొట్టి వెనకకు తరిమింది. ఈజిప్టులోనుండి చీల్చుకు రావాలనుకొన్న రెండోమొనను, ట్యునీషియాలో మిత్రరాజ్యాలు ఓడించి, ఉత్తరాఫ్రికాలో శత్రుశేషం లేకుండా చేశాయి.

భారతదేశానికి ఒకవిధంగా పడమటనుండి శత్రుదాడిని అరికట్టడానికి జరిగిన యీ యుద్ధంలో నాల్గవ భారతసైన్యం తన కర్తవ్యాన్ని నెరవేర్చింది. జర్మన్ సేనాని వాన్ ఆర్నిమ్‌ను ఖైదీగా పట్టుకొని, ప్రపంచ ప్రజలందరిమెప్పును పొందింది. పడమటనుంచి దండయాత్రరాకుండా భారతదేశాన్ని రక్షించుతున్న ఈ భారతసైనికులకు మా అభివందనాలు.

నాల్గవ భారతసైన్యం లాంటి వీరులను భారతదేశం అనేక [illegible] తయారుచేయగలదు. భారతీయుల రక్తం ధారబోసి మాతృదేశాన్ని, పడమట నాజీలనుండి, తూర్పున జపాన్ దుండగీడులనుండి కూడ, రక్షించుకోగలరు. అందుకు కావలసిందల్లా కోట్లకొలది భారతీయులను ఉత్సాహపరచగల జాతీయనాయకులను [illegible] విడుదలచేయుట: 40 కోట్ల భారతప్రజలను సమీకరించగల ప్రజానాయకులతోకూడిన జాతీయప్రభుత్వాన్ని స్థాపించి, వారికి యుద్ధనిర్వహణాధికారం అప్పగించుట. ఇవి జరిగితే కోట్లకొలది భారతయువకులు యీ యుద్ధాన్ని తమదిగా భావించి దేశరక్షణ యుద్ధరంగంలోకి వురుకుతారు.

తూర్పు నుండి జపాన్ దుండగీడులపై దాడివెడలి, బర్మా-మలయాలనువిముక్తిచేయడానికి భారతదేశం కేంద్రమనేసంగతిని చర్చిల్ ప్రధాని అమెరికన్ కాంగ్రెసు ముందు ఉపన్యాసంలో అంగీకరించారు. చైనాకు సహాయం పంపడానికి, బర్మాపై దండయాత్రకు, భారతదేశంయొక్క ప్రాముఖ్యతను ప్రతి మిలిటరీ నిపుణుడూ అంగీకరించుతారు. అంతేగాక తూర్పున జపాన్ విజయాన్నిటికి మూలకారణం మిలిటరీ కారణాలకంటే రాజకీయకారణాలే ననుట స్పష్టం. ఏమంటే, అదివరకే బ్రిటిష్ సామ్రాజ్యవాదులచే పీల్చి పిప్పి చేయబడుతున్న బానిస దేశాలపై జపాన్ దాడిసాగించింది. ఆయా దేశాలప్రజలు బ్రిటనుపై ద్వేషంవల్ల, ఈయుద్ధాన్ని తమ దేశరక్షణకొరకు జరుగుతున్న యుద్ధమనుకోలేదు. సత్వర జపాన్ విజయాలకు ఇదే ముఖ్యకారణం. ఈ సంగతి గుర్తించితే, జపాన్ వ్యూహాలను భగ్నపరచడానికి, చైనాకు సహాయాన్నిపంపడానికి, బర్మా. మలయాలను విముక్తిచేసి, జపాన్‌మీద దెబ్బతీయడానికి భారతదేశ రాజకీయ సమస్య పరిష్కారం ఎంత అవసరమో తేట తెల్లమవుతుంది.

పడమటనుండి ఫాసిస్టుల దండయాత్ర వ్యూహాన్ని ట్యునీషియా విజయంద్వారా మిత్రరాజ్యాల సైన్యాలు భగ్నమొనర్చాయి. తక్షణం భారత రాజకీయ సమస్యను పరిష్కరించి, జపాన్ దుండగీడులను ఓడించే సన్నాహాలు చేయడానికి పూర్తి అవకాశాన్ని యిచ్చాయి. దీనిని భారత ప్రజలు, మిత్రరాజ్యాల ప్రజలు, పూర్తిగా వినియోగించుకోవాలి. భారత ప్రజలు విధ్వంసక చర్యలను అరికట్టాలి. ఆహార కరువు సమస్య పరిష్కరించడానికి కృషిచేయడంద్వారా దోపిడులు, అరాజకాన్ని రాకుండా చేయాలి. కాంగ్రెస్-లీగ్ ఐక్యతపై ఆధారపడిన జాతీయ ఐక్యతను నిర్మించడానికి పూనుకోవాలి. కాంగ్రెసునాయకులను విడుదలచేయించి, జాతీయ ప్రభుత్వం నిర్మించి, యుద్ధకృషి జయప్రదంగా నిర్వహించాలి. తద్వారా యుద్ధరంగంలో పోరాడుతున్న భారత సైనికులకు సాయపడాలి. మిత్రరాజ్యాల ప్రజలు, 40 కోట్ల భారతీయుల దేశభక్తితో కూడిన సహకారాన్ని పొందటానికి భారత జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనీ, అందుకు అడ్డుగావున్న అమెరీ-లిన్‌లిత్గో ముఠాలను తొలగించాలని, ఎడతెగని ఆందోళన జేయాలి. ఈ కర్తవ్యాలను నెరవేర్చినపుడే సత్వర ప్రజా విజయం సాధ్యమవుతుంది. యుద్ధరంగంలో ప్రాణాలర్పించి పోరాడుతున్న సోదరసైనికులయెడల మన విధిని నెరవేర్చిన వారమవుతాము.

రాయలసీమ కరువునిధి జమా - ఖర్చులు

మార్చి నెంలో బెజవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్రరైతుసంఘ సాధారణసమావేశంలో రాయలసీమ కరువు నివారణకై కార్యక్రమం నిర్ణయింపబడింది. కరువుపనులువద్ద కూలీల కష్టనివారణకై వర్కర్లనుపంపుట, కరువుబాధితుల సహాయానికి, వర్కర్లను పంపుటకూ, నిధిని వసూలు చేయుట, ఇందలి ముఖ్యవిషయాలు. ఇందుకై చేసిన అప్పీలు ఫలితంగా వచ్చిన విరాళాలను, అయినఖర్చులనూ ఈక్రింద కనబరుచుచున్నాను.

జమలు

బండి వెంకటకృష్ణయ్యగారి వివాహకాలంలో 61-11-0, అన్నె రంగారావుగారు 2-0-0, గుడివాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుద్వారా 52-2-0, కపిలేశ్వరపురం ఫిర్కా నుండి 6-10-0, మాగులూరి కోటేశ్వరరావుగారి వివాహకాలంలో 41-8-0 వరప్రసాదరావుగారి వివాహకాలంలో 8-0-0, ముక్కామల నాగభూషణంగారు బట్టలు 14-3-0 మాగులూరి బసవయ్యగారు బట్టలు 10-0-0, వాకిరెడ్డి నారాయణ. రాజేశ్వరిగార్ల వివాహకాలంలో 137-6-0 చోరగుడిగ్రామ రైతుసంఘం 6-8-0, కృష్ణాపురం గ్రామరైతుసంఘం 36-9-0, దంటుపాటి మాణిక్యాలరావు 5-0-0, చదలవాడ శివాజీరావు 1-0-0, కె వీరవరప్రసాదరావు 2-0-0, నుంకర జగన్నాధం 1-0-0, భావరాజు వెంకట సుబ్బారావు 1-0-0, వీరులపాడు గ్రిస్తులు 27-0-0, గొడుగువేలం 3-6-0, గురిజాల గ్రామస్థులు 20-0-0, ఇదుపల్లి గ్రామరైతు సంఘంద్వారా 50-0-0, యన్. నరసింహారావు 5-0-0, డాక్టరు విశ్వేశ్వరశర్మ 5-0-0, డాక్టరు శతపతిగారిద్వారా 80-0-0, వి. యన్. దాసుగారిద్వారా 6-9-0 తిరువూరుతాలూకారైతుసంఘంద్వారా 20-0-0,నూతక్కి గోపాలకృష్ణయ్యగారిద్వారా 10-4-0, మానికొండనుండి 65-10-6, చికినాలనుండి 10-2-0, రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారి కుటుంబం 25-0-0, నూజివీడు తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆర్గనైజరుద్వారా 39-2-0, కొమ్మారెడ్డి రామమోహన్‌రావుగారివివాహకాలంలో 245-0-0, అక్కినేని నాగేశ్వరావు 4-0-0,ముప్పిడి స్వరాజ్యలక్ష్మి, కేశవరెడ్డిగార్ల వివాహకాలంలో 130-0-0, వింత వెంకటరెడ్డిగారు 15-0-0, చిక్కాలినేని వెంకటేశ్వరరావుగారు 8-0-0, మునునూరు నాగేశ్వరరావు 5-0-0 మునునూరు విమలాదేవి 5-0-0, ఆత్కూరు గ్రామరైతుసంఘం 10-0-0, ఆత్కూరు మహిళాసంఘం 7-0-0, వి. లక్ష్మీనారాయణగారు—రివెర్సి స్కాలర్, మద్రాసు వసూళ్ళు 49-4-0, తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘంద్వారా 25-0-0, పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘం 272-0-0, కృష్ణాజిల్లా రైతుసంఘం 600-0-0, గుంటూరు జిల్లా రైతుసంఘం 380-0-0, నెల్లూరుజిల్లా రైతుసంఘంద్వారా 20-0-0, 7 వ కృష్ణాజిల్లా రైతుమహాసభలో హుండీవసూళ్ళు 61-2-5, రైళ్ళలో వసూళ్ళు 15-0-0, ఎర్నేని అంకినీడుగారు రు 5-0-0, చింతల సూర్యనారాయణద్వారా 12-15-9, వీరపనేని శకుంతలగారు 10-0-0 వీరపనేని విష్ణువర్ధనరావుగారు 5-0-0, అనుమోలు కోటయ్యగారు 5-0-0 సా. గంగాధరరావుగారు 1-0-0, కె శోభనాచలపతిరావుగారు 1-0-0, కడియాల వెంకటేశ్వరరావుగారు 5-0-0, చిల్లర వసూళ్ళు 2-7-0, రాయలసీమ వర్కర్లు తిరిగి యిచ్చింది 6-8-0, నూతక్కి ఇందిరాదేవిగారు 40-0-0, నడింపల్లి వెంకటపతిరాజు 10-0-0, రావి దుర్గాప్రసాదరావుగారు 50-0-0, తుమ్మల బలరామయ్యగారు 5-0-0, కంఠంనేని రామకృష్ణయ్యగారు 6-0-0, నాదెళ్ళ బుచ్చికోటయ్యగారు 10-0-0, కంఠంనేని భావమ్మగారు 20-0-0, వి. సత్యనారాయణగారు 5-0-0, మద్ది వీరయ్యగారు 2-0-0.—మొత్తం 2699-12-11.

ఖర్చులు

అనంతపురంజిల్లా క్షామనివారణకమిటీకి 1100-0-0 (ఇందులో,పంపబడే ధాన్యం విలువ రు 900-0-0 లు కలిసివున్నవి). మనియార్డరు వగైరా ఖర్చులు 3-8-0, వర్కర్లకు—(బళ్ళారిజిల్లా క్యాంపులు) చినహోతూరు 123-0-0, పెదహోతూర్వి 110-12-0, చామలగూడూరు 80-11-0 కొక్కరచేడు 51-6-6 (అనంతపురంజిల్లా క్యాంపులు) బాకాల 110-4-0, పొత్తూరు 110-4-0, బుక్కపట్నం 130-4-0, చీకలవాగువల్లి 60-2-0, (కర్నూలుజిల్లా క్యాంపులు) [illegible] 170-12-0, కడివెళ్ళ 65-4-0, జొల్లవరం 45-9-0, కడపజిల్లా క్యాంపులకు 90-8-0, వర్కర్లకు మందులు పుస్తకాలు వగైరా పాదరుఖర్చు 53-15-6, బట్టలు పంపుటకు 3-1-0, నిల్వ 390-7-11,—మొత్తం 2699-12-11.

వస్తురూపం విరాళాలు

దావ రామతులశమ్మగారు 1 బంగారు ముక్కుపుడక; ప. గోదావరి జిల్లా రైతుసంఘం ద్వారా 4 బస్తాల బియ్యం; బట్టలు (ప. గో., కృష్ణ జిల్లాలు) 295; డాక్టరు శతపతిగారు 200 మందికి మపేక్రైల్ మందు; పొలమూరు గ్రామ వైద్యులు 40 మందుకుప్పెలు.

షరా:—బట్టలు, మందులు మాత్రం అనంతపురం క్షామనివారణ కమిటీకి పంపబడ్డవి. ధాన్యం పంపుటకై అధికార్లకు పర్మిటుకొరకై వ్రాయబడ్డది.

వివాహాంలో చేయబడ్డ వాగ్దానాలు ఇంకనూ వున్నవి. కొన్ని జిల్లాల హుండీ వసూళ్ళు జిల్లారైతుసంఘాలకు పంపబడ్డాయి. కాబట్టి జిల్లారైతు సంఘం మొత్తాలలో ఈ హుండీ వసూళ్ళు కలిసివున్నాయి.

ఇట్లు,

నండూరి ప్రసాదరావు,

రాష్ట్ర రైతుసంఘ ప్రధానకార్యదర్శి. 19-5-43.

అదనపుపన్ను రద్దుచెయ్యాలి
పొగాకుపన్నుచట్టం సవరించాలి

గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు. కొల్లా వెంకయ్యగారు ఈదిగువ ప్రకటన పంపారు :

"మద్రాసు నెలహాదార్ల ప్రభుత్వం, ధరల పెరుగుదల రైతు ఆదాయం వల్ల పెరిగిందనే నెపంతో, మూలపారవేసిన రీసెటిల్‌మెంటురేటు నమలు జరుప బూనింది. ఇదివరకే ప్రభుత్వంచే నిర్ణయింపబడ్డ ఆరోగ్యస్వామి, మాష్ట్యాంక్, విచారణసంఘములు రీసెటిల్‌మెంటు నమలు జరుపరాదని, కృష్ణా, గోదావరిజిల్లా ప్రదేశములలో రూపాయికి రెండణాలు రెమిషన్ ఇవ్వమని, కోరాయి. ఆంధ్రరాష్ట్రరైతుసంఘమునకు నాడు అధ్యక్ష, కార్యదర్శులుగా వున్న శ్రీ॥ శ్రీ॥ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి. కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు కేవరాజుగార్ల నాయకత్వమున మద్రాసుకు కాలినడకన వెళ్ళిన రైతుయాత్రాదళం, రీసెటిల్‌మెంటురేటును రద్దుచెయ్యాలనే రైతుల కోర్కెను కాంగ్రెసు మంత్రివర్గానికి స్పష్టపరిచింది. కాంగ్రెసు, రైతుసంఘాలు. రీసెటిల్మెంటురేటును రద్దు చేయించుటకు బ్రహ్మాండమైన ఉద్యమాలు నడిపాయి. కాంగ్రెసు మంత్రివర్గం, మారిష్ట్యాంక్ విచారణకమిటీ రిపోర్టు రాకమునుపే రీసెటిల్‌మెంటు రేటు వాయిదావేస్తూ, డెల్టాప్రాంతంలో నీటి తీరువకి రూపాయకు రెండు అణాలు రెమిషన్ యిచ్చింది. కాంగ్రెసు, రైతు, ఉద్యమాల ఫలితంగా వాయిదా వేయబడిన ఈ రీసెటిల్‌మెంటురేటును బయటికిలాగి, నెలహాదార్ల ప్రభుత్వం, ప్రజల అనైక్యతను ఆధారంగా తీసుకొని, ప్రజలపై రుద్దు చూస్తుంది. ఇందు మూలంగా భూమి శిస్తు రెండణాలనుంచి మూడణాలవరకు పెరుగుతుంది.

మన రైతాంగం చాల వెనుకబడి వున్నది. రైతులలో 100 కి 10 మందికూడ చదువు నేర్చినవారు లేరు. కేంద్రప్రభుత్వం పొగాకు ఎక్సైజు చట్టముతో అనవసరమైన వ్యవహారములను పెంచి, అమాయక రైతులను అధికారులు, మోనాపలి వ్యాపారులు, ప్రయివేట్ల దయాదాక్షిణ్యములకు ఒప్పగిస్తూ వుంది. రైతు తనకు ఎంత సరుకు వుండిందో తెలిసికొని సరిపోయేదానికి, భూమిలో మొక్కలునాటినప్పటినుండి లెక్కలను తయారుచేసి వుంచాలనీ, రైతు తనసరుకును అధికార్ల అనుమతిపొందినగదిలోనే వుంచి, గదికి నెంబరులు వేయాలనీ, కాటా తూనిక రాళ్ళు సిద్ధంగా వుంచాలనీ, జూన్ 30 తదుపరి సరుకు గిడ్డంగులలో నిల్వచేయాలనీ, అనేక అనవసరమైన, రైతుకు హానికరమైన, నియమాలను విధించింది. ట్రైసెన్సులకు స్టాంపుడ్యూటీలతో, పబ్లిక్ వేర్‌హౌసుల అద్దెలతో, రైతు కృంగిపోయే పరిస్థితి వచ్చింది. పొగాకు కనీసధర, పొగాకువస్తువులకు గరిష్ఠధర, నిర్ణయించకపోతే, ఇదివరకే మద్రాసు ప్రభుత్వంచే వేయబడ్డ పొగాకు వస్తువులపై పన్ను, మార్కెట్టు లైసెన్సుపన్ను, అమ్మకపు పన్నులచే పొగాకు ధరలు స్థిరంగాలేక. బీద ఉపయోగించే బీడి, చుట్ట, చౌకసిగరెట్ల ధరలు పెరిగిపోయి బాధపడే ప్రజల జీవితాలకు గొడ్డలిపెట్టవుతుంది. కాన, కేంద్రప్రభుత్వం కనీసధరలు నిర్ణయించేటట్లు,రాష్ట్రప్రభుత్వమునకు కొంతవిరాళమిచ్చేటట్లు, ఈచట్టాను సవరించేటట్లు రైతులంతా ఆందోళనచేయాలి."

సత్తెనపల్లి తాలూకాలో రైతుసంఘ ప్రచారం

ఈ నెల 10 వ తేదీ నుండి కామ్రేడ్ వావిలాల గోపాలకృష్ణయ్య నాయకత్వాన సత్తెనపల్లి ఫిర్కాలోను, కామ్రేడ్ అమరవాది కృష్ణమూర్తి నాయకత్వాన ఫిరంగిపురం ఫిర్కాలోను, కామ్రేడ్ పూదోట రాజయ్య నాయకత్వాన పెదకూరపాడు ఫిర్కాలోను, కామ్రేడ్ దాట్ల గురవరాజు నాయకత్వాన బెల్లంకొండ ఫిర్కాలోను, కామ్రేడ్ అమంచి నరసింహారావు నాయకత్వాన అచ్చంపేట ఫిర్కాలోను, ప్రచారదళాలు తమ యాత్రను సాగించి రోజుకు రెండు గ్రామాలు చొప్పున సభలుచేసి, గ్రూప్ ముచ్చట్ల మూలంగాను, ఐక్యతద్వారా ఈ పన్నుల భారాన్ని తగ్గించుకోవలెనని ప్రచారం సాగిస్తున్నాయి. ప్రజలు వందలాదిగా సభలకు వస్తున్నారు.

పోలండు - సోవియట్ యూనియన్ ప్రభుత్వాలమధ్య విభేదాలకు కారణం ?

మే 7 వ తేదీన సోవియట్ విదేశాంగ సహాయ మంత్రి [illegible] విషిన్‌స్కీ పత్రికా విలేఖరులముందు ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. దానిలో పోలిష్ రాయబార కార్యాలయానికి చెందిన మిలిటరి అధికారి, [illegible] వగైరా సోవియట్ వ్యతిరేక [illegible] జరిపారని రుజువుచేశారు. ఈ ప్రకటనలో సోవియట్ జర్మన్‌యుద్ధం ప్రారంభమయినప్పటినుండి జరిగిన విషయాలు బట్టబయలు చేయబడ్డాయి. వీటిని సాకల్యంగా తెలుసుకోవాలంటే వెనకటి చరిత్రను క్లుప్తంగా తెలుసుకోవడం అవసరం.

నాలుగేండ్ల క్రితం

1939లో ఈ పోలిష్ ప్రభుత్వంలో వున్న అభివృద్ధినిరోధకులే, పోలెండును రక్షించడానికి సోవియట్ సహాయాన్ని నిరాకరించుటద్వారా, నాజీ దుండగీడులకు తమదేశాన్ని అప్పగించడానికి సిద్ధమయ్యారు. నాజీలు పోలెండులో వేగం ఆక్రమించారు. ఈ పోలిష్ ప్రభుత్వం, దేశాన్ని వదలి పారిపోయింది. వెంటనే సోవియట్ రెడ్‌ఆర్మీ ముందుకు సాగి, వైట్‌రష్యన్, యుక్రైన్ ప్రజలను నాజీ హస్తాల నుండి రక్షించింది. ఈ ప్రజలు పోలిష్‌జాతికి చెందినవారు కారు. వారు సోవియట్ యూనియన్‌లో భాగాలైన వైట్‌రష్యన్, యుక్రైన్, రిపబ్లిక్‌లకు చెందినవారు. 1920 లో, సోవియటులు బలహీనంగా వున్నప్పుడు, [illegible] పోలిష్ విద్రోహులు [illegible] కాజేశారు. అందుచే యీ ప్రాంతాన్ని రెడ్‌ఆర్మీ ఆక్రమించుకోవడం తమప్రజలను విముక్తి చేయడమే గాని, ఏ విధంగాను దురాక్రమణ అనిపించుకోదు. పైగా సోవియట్ ఆక్రమణ, పోలిష్‌ప్రజలలో స్వాతంత్ర్యం పొందగలమని ఆశాజ్యోతిని కూడా రగుల్కొల్పింది. కాని, దేశాన్ని క్లిష్ట సమయంలో వదలిపారిపోయిన పోలిష్‌ప్రభుత్వం, లండను హోటళ్ళలో సురక్షితంగా తిష్టవేసి, రెడ్‌ఆర్మీ దొంగపోటు పొడిచిందని నిందించింది. పోలండు ప్రజలు నాజీల పరిపాలనక్రింద నానాహింసలు పడుతున్నారు.

సోవియట్ - పోలండు సంధి

1941 జూన్ 22 తేదీ నాజీలు సోవియటు యూనియన్‌పై దురాక్రమణ ప్రారంభించారు. 1939 లో పోలిష్ ప్రభుత్వం దేనిని నిరాకరించిందో, అదే జరుగుతూంది. రెడ్‌ఆర్మీ, సోవియట్‌ప్రజలు, పోలిష్‌ప్రజలు, అందరికీ శత్రువయిన ఫాసిజానికి వ్యతిరేకంగా, భుజం భుజం కలిపి పోరాడుతున్నారు. సోవియట్ ప్రభుత్వం, వెనుక పోలండు ప్రభుత్వంచేసిన తప్పును త్రవ్వలేదు. 1941 జూలైలో పోలిష్ ప్రభుత్వంతో స్నేహసంధి చేసుకుంది. సోవియట్ యూనియన్‌లో పోలిష్ సైన్యాన్ని నిర్మించి, రెడ్‌ఆర్మీతో కలసి పోరాటానికి అంగీకరించబడింది.

పోలిష్ సైన్యం

సోవియట్ భూమిలో, సోవియట్ ప్రభుత్వ సహాయంతో, పోలిష్ సేనానిక్రింద 96 వేల పోలిష్‌సైన్యం నిర్మించబడింది. సోవియట్ ప్రభుత్వం 30 కోట్ల రూబుల్సు అప్పుయిచ్చి, సైన్యానికి ట్రైనింగ్ ఏర్పాట్లు, ఆయుధసప్లయి, చేసింది. కాని, ఈ సైన్యాన్ని పోలిష్ ప్రభుత్వం యుద్ధరంగానికి పంపలేదు. పోలిష్ సేనాని, జనరల్ ఆండర్సు తనసేన 1941 అక్టోబరు తయారుగా ఉంటుందన్నారు. 1941 దాటిపోయింది. తరువాత 1942 జూన్‌కు యుద్ధరంగానికి పంపుతానన్నారు. ఆగడువూ దాటిపోయింది. 1942 వ సంవత్సరమే దాటిపోయింది కాని, రష్యన్ యుద్ధరంగానికి పోలిష్‌సైన్యాన్ని పంపలేదు. ఆఖరుగా 80 వేల పోలిష్ సైనికులు కుటుంబాలతోసహా మధ్యప్రాచ్యానికి పంపబడ్డారు.

1943 ప్రారంభానికి పరిస్థితి యిది. సోవియట్ భూమిలో వున్న పోలిష్ కుటుంబాలకు సహాయం నిమిత్తం, సోవియట్ ప్రభుత్వం 10 కోట్ల రూబుల్సు అప్పు యిచ్చింది. వీరి జాతీయసంస్థలను వృద్ధిచేసికోడానికి అవకాశ మిచ్చింది. పోలిష్ పాఠశాలలు, పత్రికలు నడుపుకోడానికి సౌకర్యాలు ఏర్పరచింది.

కుట్రలు

కాని, పోలిష్ రాయబార కార్యాలయానికి చెందిన ద్రోహులు, యీ సౌకర్యాలను సోవియట్ వ్యతిరేక కుట్రలు జరుపడానికి, వినియోగింపుచున్నారు. సోవియట్ ఓడిపోతుందని ప్రచారం చేశారు. విధ్వంసక చర్యలు జరుపడానికి కుట్రలు పన్నారు. కామ్రేడ్ విషిన్‌స్కీ ఈ ఆరోపణ లన్నిటినీ రుజువు చేశారు. ఈ కుట్రదారులు కొందరు రహస్య కాగితాలతో పట్టుబడ్డారు. కాని, పేరిని పోలిష్ ప్రభుత్వం దండించలేదు. ఐనా సోవియట్ ఓర్పు వహించింది.

నాజీలు కల్పించిన కాకమ్మకథలు తీసికొని పోలిష్ ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వంపై దుష్ప్రచారం ప్రారంభించింది. స్మోలెన్‌స్కు ప్రాంతంలో 12 వేల మంది పోలిష్ ఉద్యోగులను రెండేళ్లక్రిందట సోవియట్ ప్రభుత్వం చంపి పాతిపెట్టిందని నాజీలవిందరోవణ. [illegible] 2 వేలమంది12 వేలదాకా గోబెల్సు పెంచుకొంటూ వచ్చాడు. ఈగోరీలను సోవియట్‌లు దాచాలని ప్రయత్నించాయట. కాని, త్రవ్వబడిన కంకాళాలకు, పోలిష్ యూనిఫారమ్‌లు వున్నాయట. ఎంత పరస్పర వైరుధ్యం! ఇది కల్పితమనడానికి వేరే సాక్ష్యమెందుకు? అందుచేతనే, విచారణ చేయాలని నాజీలచే కోరబడిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంఘం, నాజీ ఆక్రమిత ప్రదేశంలో నిష్పక్షపాత విచారణ అసాధ్యమని నిరాకరించింది.

పోలిష్ ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి ?

ఐనప్పటికి పోలిష్ ప్రభుత్వం గోబెల్సు కల్పించిన యీకాకమ్మ కథను సోవియట్ వ్యతిరేక ప్రచారానికి వినియోగించింది. కారణం ఏమిటి? [illegible] రుమేనియా, హంగరీ, [illegible] ఆదిగాగల [illegible] ఇవి పోలిష్ ప్రభుత్వంలోని అభివృద్ధి నిరోధకుల కోర్కెలు. గత 4 సంవత్సరాల అనుభవాలనుంచి ఈద్రోహుల బుద్ధిని మార్చలేదు. మ్యూనిక్ నాటి మాదిరిగానే వారున్నారు.

కాని, 1943 వ సంవత్సరం 1939 కాదు. ప్రపంచం ఎంతో మారిపోయింది. మ్యూనిక్ ద్రోహుల యుగం గడచిపోయింది. నాజీల దుండగాలకు [illegible] గా అనుభవించిన పోలిష్ ప్రజలు, [illegible] స్వాతంత్ర్య ప్రజలు, ఎంతో నేర్చుకున్నారు. సోవియట్ రెడ్ ఆర్మీ ఏవిధంగా నాజీలను హతమారుస్తున్నది. సోవియట్ ప్రజలు తమ స్వాతంత్ర్యంకొరకు ఎలా పోరాడుతున్నారో, చూచి వారినుండి గుణపాఠం నేర్చుకొంటున్నారు.

1939 లో పోలిష్ ప్రభుత్వం సోవియట్ సహాయాన్ని నిరాకరించినప్పుడు, చాంబర్లేను, దలాడియర్ ద్రోహుల ప్రయత్నాలు భావిని జయించాయి. పోలిష్ ప్రభుత్వ కుట్రను వెల్లడిచేసి, ప్రపంచ న్యాయస్థానానికి సోవియట్ ప్రభుత్వం [illegible] చేసింది. బ్రిటిష్ అమెరికా ప్రభుత్వాలలో ఆందోళన బయలుదేరింది. రూజ్‌వెల్టు అధ్యక్షుని రాయబారి మాస్కోకు ప్రయాణం కట్టాడు. లండను టైమ్సు, న్యూస్ క్రానికల్, పత్రికలు పోలిష్ ప్రభుత్వాన్ని ఆక్షేపించాయి.

పోలిష్ దేశభక్తులు

పోలిష్ ప్రభుత్వం పోలిష్ ప్రజలు, రెడ్‌ఆర్మీతో కలసి నాజీలతో పోరాడటాన్ని యింక అరికట్టలేరు. పోలిష్ దేశభక్తులు ఒక సంఘంగా ఏర్పడి తమ సైన్యాన్ని నిర్మించడానికి పూనుకొన్నారు. సోవియట్ ప్రభుత్వం పోలిష్‌ప్రజలకు తమ దేశానికి విముక్తిచేకూర్చడానికి సంపూర్ణ సహాయం చేసింది. కామ్రేడ్ స్టాలిన్ పోలిష్ ప్రజలకు రెడ్‌ఆర్మీ పోలాండు స్వాతంత్ర్యం కొరకు కూడ పోరాడుతూందని స్పష్టపరిచారు.

(1) హిట్లరును ఓడించాక (మిగతా 7 వ పేజీలో)

[illegible] గతసంవత్సరం అక్టోబరులో వచ్చిన వరదలవల్ల [illegible] కంటాయి ప్రాంతంలోనే [illegible] వేల ఇళ్లు కూలిపోయాయి.

వేలకు వేలు పశువులు చచ్చిపోయ్యాయి.

[illegible] పెట్టా నేమా పడి [illegible] పోయాయి.

50 వేల కొబ్బరిమొక్కలు కూకటివేళ్ళతో ఊడ [illegible] పోయాయి.

[illegible] వరహాల పంట నాశనమైపోయింది.

[illegible] నష్టాలే పూరీ, గంజాం, తూర్పు కటక్ జిల్లాల్లో కూడా కల్గాయి.

వరదలొచ్చి ఆరునెల్లయింది కాని, ఆ ప్రాంతాల [illegible] ఇంతవరకూ నష్టాన్ని కోలుకొనేలేదు.

[illegible] కటక్ బాలసోర్ ప్రాంతంలోని 17 గ్రామాల్లో సంచారంచేసి వచ్చిన ఆరుగురు ఒరిస్సా [illegible] ఒక నివేదిక ప్రకటించారు.

దాంట్లో—

"ప్రజలు ఇంకా యిళ్ళు కట్టుకోనేలేదు. రెండు, మూడురోజులనుంచి తిండి లేక దొక్కలెండుకుపోయిన పసిపిల్లల్ని అనేక యిళ్ళల్లో చూచేసరికి విభ్రాంతులమైపోయాం....

పెళ్ళాం బిడ్డల్ని పోషించలేక అదైర్యపడి అనేక మంది భర్తలు ఇళ్ళొదిలి పారిపోయ్యారు.

బీదా బిక్కి ఆకూ అలం తిని పొట్ట నింపుకుంటున్నారు.

అన్నమో రామచంద్రా యని అలమటిస్తూ ఆకొన్న [illegible] మరణించిన ఘటనలను కళ్ళార చూచాం.

ఒకటి రెండు నెలలు కూడా నిండని పసికూనల్ని [illegible] రూపాయలకు అమ్ముకున్న నాల్గు ఉదాహరణలు కూడా ఉన్నాయి." అని వెలిబుచ్చారు.

ఇలాంటి హృదయవిదారక విపత్తులకు ఒరిస్సా ప్రజలు గురియౌతున్నప్పటికీ, ప్రజల కష్టాలనుగురించి ప్రభుత్వం సరిగా విచారించటమే లేదు.

ఒక్క డిప్యూటీకలెక్టర్ అధికారి తప్ప, బాలసోర్ జిల్లాలో ఇంకేప్రభుత్వోద్యోగీ అడుగు పెట్టనేలేదు.

కమ్యూనిస్టులూ, కాంగ్రెసువాదులూ కలిసి నష్టపడ్డ కుటుంబాలకు సాయపడటానికి [illegible]

★ ఇతర రాష్ట్రాల్లో ఆహారసమస్య

తిండికోసం పసిపిల్లల్ని అమ్ముకొంటున్నారు

చేస్తున్నారు. అఖిలభారత హరిజనసేవాసంఘ కార్యదర్శి శ్రీ ఎ. వి. థక్కర్ అధ్యక్షతను బాధానివారణ కమిటీని స్థాపించారు. బాధితులసహాయార్థం నిధి వసూలుచేస్తున్నారు. ఈ ప్రయత్నంలో అన్ని పార్టీల వారిని కలుపుకొని పనిచేయటానికి కమ్యూనిస్టులు తీవ్రకృషి కొనసాగిస్తున్నారు.

లాహోరులో మూలనున్న ముసలమ్మలు కూడా కదలివస్తున్నారు

ఆహారసమస్యా పరిష్కారంకోసం మూడుమాసాల నుంచి లాహోరు స్త్రీలు ఆందోళన కొనసాగిస్తున్నారు. తత్ఫలితంగా అధికారులు స్త్రీలకు ప్రత్యేక చౌకడిపోలను ఏర్పాటుచేశారు. కాని ప్రభుత్వం యీ మధ్య గోధుమపిండికి ధరలు పెంచింది. తాము రూపాయికి ఎనిమిదిశేర్ల చొప్పున కొన్నప్పటికీ, 4½ శేర్ల చొప్పునే అమ్మటం మొదలెట్టారు.

వెంటనే - వీధివీధినీ, మూలమూలలా మీటింగులు పెట్టుకుంటూ స్త్రీవాలంటీర్లు తీవ్రప్రచారం చేశారు. రోజూ సెక్రటేరియట్‌దగ్గరకు రాయబారాలు నడిపేవారు. చంటిపిల్లల్ని చంకలేసుకొన్నవాళ్ళూ, మూలనున్న ముసలమ్మలూ, కూడ రాయబారాల్లో పాల్గొన్నారు. ఆహారపదార్థాలను సంపాదించుకోటంకోసం - కుల, మత విచక్షణలేకుండా అన్నిరకాల వాళ్ళనీ కూడగట్టుకున్నారు. స్త్రీవాలంటీర్ల ఈ మూడు నెలల కృషిఫలితంగా ఎన్నడూ గడపదాటని ఘోషా స్త్రీలుకూడా ఈ ఆందోళనలో చేతులుకలిపారు.

ఈ సర్వతోముఖమైన ఆందోళనకు అధికారులు లొంగక తప్పిందికాదు. రూపాయికి 6 శేర్ల చొప్పున అమ్మటానికి ఏర్పాట్లు చేశారు.

ఈ ఆందోళన జరుగుతున్న కాల్గురోజుల్లోనూ ఎనిమిదివందలమందిని మహిళాసంఘంలో సభ్యులుగా చేర్పించారు.

బెంగాలులో

రంగపూర్‌లో ఒక దుకాణదారు దురాశతో బియ్యానికి అయిదునిమిషాల్లో 50 రెట్లు ధరలు పెంచాడు, బియ్యం కొనుక్కోటానికి వచ్చిన జనానికి ఈ దురాశ చూచేసరికి ఒళ్ళు మండుకొచ్చింది. నిల్వున్న స్థానికషాపు లూటీ చేయడానికి సంసిద్ధమయ్యారు.

లూటీచేస్తే — కొత్తగా ఒరిగినదేమీలేకపోవటం అటుంచి, ఉన్నదికాస్తా ఊడుతుందని వలంటీర్లు ప్రజలకు బోధించారు. లూటీలు ఆగిపోయాయి.

కుతాబ్‌పూర్, మైమన్‌సింగ్, బారిసాల్, చిటగాంగ్, కలకత్తా, మొదలైన బెంగాల్లోని వివిధ ప్రాంతాల్లోనూ ఆహారకమిటీలవారూ, వలంటీర్లూ చక్కటి కార్యక్రమం కొనసాగిస్తున్నారు. కాంతిరక్షణ దళాలను ఏర్పాటుచేశారు. న్యాయమైన ధరలకు సరుకు అమ్మేటట్టు, అధికారుల దగ్గరనుంచి సరుకు అధికంగా సప్లయి అయ్యేటట్టు, కృషిచేశారు.

ఇంతటి కృషిచేస్తున్నప్పటికీ అధికారుల అడ్డుపుల్లలు ఎక్కువౌతున్నాయి. మైమనసింగ్, రంగపూర్, జల్పాయ్‌గురి, మొదలైనప్రాంతాల్లో చాలమంది కమ్యూనిస్టుల్ని అరెస్టు చేస్తున్నారు.

మలబారులో

మలబారులో ఆహారపదార్థాలు చాల కొరతగావున్నాయి. అక్కడ పండేపంట సగం జనాభాకుకూడా చాలనట్టుంటుంది. ఈకొరతను పూర్చటంకోసం బెజవాడనుంచీ, కటక్‌నుంచీ, ధాన్యంతెప్పించి, కాలాకాలాలవారిగా పంచటానికి అధికారులు ఏర్పాటుచేశారు. కాని, అవి తాలూకాల్లో కోటా ఏమూలకీ చాలటంలేదు. ఆహారకమిటీలు, ఇతరప్రముఖులూ, కలిసి కోటా పెంచాలని ఆందోళన చేస్తున్నారు.

ఈ ఆందోళనతోపాటు, ఇతర ప్రధాన విషయాల్లో కూడ వలంటీర్లు తమ దృష్టిని కేంద్రీకరించి పనిచేస్తున్నారు. సాధ్యమైన ధాన్యాన్ని స్థానిక ఉత్పత్తికి తగినట్లు తాలూకాలవారీగా పంచాలి. ధాన్యం దొంగ మార్కెట్టులోకి పోకుండా ప్రజలకందరికీ అందుబాటు అయ్యేటట్టు చూడాలి—అని కార్యక్రమం ప్రారంభించారు.

అన్ని పార్టీలకూ ప్రాతినిధ్యం వహించిన ఆహార కమిటీలను స్థాపించనిదే, వాలంటీర్లను చేర్పించనిదే, రేషన్ కార్డులను యేర్పాటు చేయందే — యీ కృషి జయప్రదంకాదు. ఇందుకోసం వలంటీర్లు తీవ్రకృషి చేస్తున్నారు.

దుకాణదార్ల సహకారం రోజురోజుకూ ఎక్కువౌతూంది. అన్నిపార్టీలతో కూడిన ఆహారకమిటీలను యేర్పాటు చేసినచోట, ఏకొద్దిమందో మినహా మిగతా అంతా ఆహారకమిటీల కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

చిరక్కాలు తాలూకా భూస్వాములుకూడా ప్రజల ఆహారకమిటీలతో చేతులు కలపాల్సిన అవసరాన్ని గుర్తించారు. రైతు వుద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికి కంకణం కట్టుకున్న బద్ధశత్రువులు కూడా — తమగ్రామాలనుంచి ధాన్యం ఎగుమతి అరికట్టటానికి అంగీకరించారు. స్థానిక ఆహారకమిటీల ద్వారా రూపాయికి 4, 4½ శేర్ల చొప్పున అమ్మించటానికి యేర్పాట్లు చేస్తున్నారు. రైతు వుద్యమాన్ని పెంపొందింపచేయటమూ లేక విచ్ఛిన్నంచేయటమూ అనే ప్రశ్న నదలిపెట్టి, తమనీ, ప్రజల్నీ, కూడా యీ ఆహారసంక్షోభంనుంచీ, దోపిడీలనుంచీ, తప్పించటమే ప్రధానసమస్యగా గుర్తించారు. ఈవిధంగా ఆహారసమస్యను పరిష్కరించటానికి, వివిధ పార్టీలలోనూ, వర్గాలలోనూ ఐక్యతను సాధించేందుకు, కృషి చేస్తున్న, మలబార్ కమ్యూనిస్టుల ప్రయత్నాలు జయప్రదమౌతున్నాయి.

మన రాజకీయాలు

- ఇన్‌ఫ్లేషన్ అరికట్టడం ఎలా
- మితవాదనాయకుల ప్రకటన
- కమ్యూనిస్టు మహాసభ

యుద్ధానికి ముందు 1939 లో 180 కోట్ల రూపాయిలవిలువ కర్రెన్సీ చలామణిలో వుండేది. 1942 లో 425 కోట్లు, నేడు 600 కోట్ల రూపాయల కర్రెన్సీ చలామణిలో వుంది. దీని ఫలితంగా రూపాయి విలువ పడిపోయింది; జీవితావసరాలైన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనినే ఇన్‌ఫ్లేషను అంటారు.

ఈ ఇన్‌ఫ్లేషను ప్రధానకారణం ఏమిటి? [illegible] కోట్లకొలది విలువైన [illegible] గా [illegible] కొంటూంది. అందుకుగాను [illegible] స్టెర్లింగ్ కర్రెన్సీలో ఇండియా [illegible] చెల్లించుతోంది. ఇండియా ప్రభుత్వం [illegible] అప్పుచేసి బ్రిటిషుప్రభుత్వం తరఫున [illegible] చెల్లించుతోంది. ఇది [illegible] ఇన్‌ఫ్లేషనుకు ముఖ్యకారణం. దీనికి భారత [illegible] తీవ్రమైన [illegible] తెలుపు [illegible]

[illegible]

[illegible] అమ్ముడుపోయే మార్కెట్టుగా వుండాలి. దీనికి [illegible] యుద్ధపరిస్థితులవల్ల ఓడల రవాణాసౌకర్యం [illegible] వస్తువులు పైకి చెల్లించడం [illegible] ఇన్‌ఫ్లేషన్ మరింత తీవ్రరూపం [illegible]ది.

ప్రభుత్వం తొంటి చెయ్యి!

మొన్నటివరకు ఇన్‌ఫ్లేషన్ లేనేలేదని [illegible]గింది. [illegible] కట్లుతెరచింది. [illegible] అధికధరలు అవుతేనుడా [illegible] రెండు అర్డినెన్సులు ప్రకటించింది. ఒకటి అదనపు [illegible] అర్డినెన్సు. ఇదివరకున్న శాసనం ప్రకారమే [illegible] మాటికి 18⅓, అధిక లాభాల [illegible] మాటికి 66⅔ కలిపి మొత్తం మాటికి 80 వంతు ప్రభుత్వానికి పోతూంది. ప్రస్తుత అర్డినెన్సు ప్రకారం మిగిలిన మాటికి 20 లోనూ 19⅔ వంతులు ప్రభుత్వంవద్ద డిపాజిట్ చేయాలి. అనగా పరిశ్రమలు, [illegible] తమ లాభాలలో మాటికి 6⅔ వంతు మాత్రమే భాగస్వాములకు పంచడానికి వీలుంది. అంతేగాక ఈ అర్డినెన్సు వడ్డీవ్యాపారులకు [illegible] కంట్రోలు చేయడానికి ప్రభుత్వానికి అధికారం యిస్తోంది. సాధారణంగా జీతం పెంచకుండా [illegible] యజమానులు పనివారికి [illegible] నెలల జీతం బోనస్ యిస్తారు. అసలే జీవిత [illegible] భరించలేక బాధపడుతున్న పనివారికి [illegible] అర్డినెన్సు మరొక దెబ్బ.

[illegible] అర్డినెన్సుద్వారా ప్రభుత్వం తమ అనుమతి [illegible] కొత్తకంపెనీలను పెట్టరాదనీ, ఇదివరకేవున్న [illegible] పెట్టుబడి పెంచరాదనీ నిషేధించుతోంది.

ఫలితాలేమిటి?

పై అర్డినెన్సుల ద్వారా ప్రభుత్వం షావుకార్ల [illegible] లాభాలను తిరిగి మార్కెటుకొచ్చి వెళ్ళకుండా కట్టాలని ప్రయత్నించుతోంది. ఈవిధంగా ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను సేకరించగల్గుతుందని [illegible]. కాని, దీనివల్లన ఇన్‌ఫ్లేషన్ కట్టబడుతుందా? అంటే లేదనే చెప్పాలి. ఇది [illegible] వస్తువుల ద్వారా తమ హస్తగతం అవుతున్న [illegible] 80 వంతులను ఏమిచేస్తుంది? యుద్ధ పరప [illegible] మార్కెటుకో అప్పుపెడుతోంది. అపుడు [illegible] డిపాజిటు చేయబడే మాటికి [illegible] ఆదేవిధంగా ప్రభుత్వం వినియోగించుతుంది. [illegible] దీనివల్లచేకూరే 100 కోట్లు షావుకారు చేతి [illegible] ప్రభుత్వం చేతిలోకి పోతాయేగాని, చివరకు [illegible] ఖర్చుచేయుచుంటాయి మార్కెటుపై

ఉత్పత్తి తగ్గదు. ఇన్‌ఫ్లేషనుగాని, ధరల పెంపుదలగాని, అరికట్టడం జరుగదు.

పైగా షావుకార్లు తమకు మిగిలే లాభంలో మాటికి 6⅔ మాత్రమేగాన, 'లా'నుండి తప్పించుకోడానికి, తమ వ్యాపారాన్ని వృద్ధిచేసికోడానికి అనేక దగా పద్ధతులు వినియోగించుతారు. పెట్టుబడిదారులు—ప్రభుత్వము మధ్య ఎడతెగని ఒకరకం గెరిల్లా పోరాటం ప్రారంభమవుతుంది. ఫలితమేమంటే, ఉత్పత్తి కుంటుపడుతుంది. బోనసులు కంట్రోలుచేయడంవల్ల న్యాయమైన అధికధరల అలవెన్సు లేక యిదివరకే బాధపడుతున్న కార్మికులలో మరింత అసంతృప్తి వ్యాపించుతుంది. యజమానులు-కార్మికుల మధ్య పోరాటాలు తప్పనిసరి అవుతాయి. కార్మికులు ఉత్పత్తిచేసే శక్తి తగ్గిపోతుంది.

సరియైన మార్గం?

అందుచే పైఅర్డినెన్సులు ఏవిధంగానూ ఇన్‌ఫ్లేషనును అరికట్టవు. పారిశ్రామిక వస్తువుల ధరల హెచ్చుదలను ఆపుచేయవు. అదనపు లాభాలను కంట్రోలు చేయవు అవి చేసేదల్లా ఏమిటంటే, లాభాలు విపరీతంగా పెరుగనిస్తాయి. అందులో హెచ్చుభాగం ప్రభుత్వము కాజేస్తుంది. అందుచే యివి కేవలం పన్నులు వేసే అర్డినెన్సులేగాని, ఇన్‌ఫ్లేషను, ధరల హెచ్చుదలను, ఆపే శాసనాలు కావు. దేశరక్షణకు డబ్బు కావలసినమాట నిజమే. కాని, ప్రభుత్వం అవలంబించిన యీమార్గంవల్ల పరిశ్రమలయజమానులను, షావుకారులను, వ్యతిరేకపరచడానికి వెట్టుతుంది. ఉత్పత్తి కుంటుపడి, యుద్ధ కృషికి ఆటంకాలు హెచ్చుతాయి. అందుచే యిది కోతివైద్యంగా మాత్రమే అనిపించుతూంది.

అయితే యుద్ధ కృషికి భారత పరిశ్రమల సంపూర్ణ సహకారం సంపాదించడానికి మార్గం ఏమిటి? యుద్ధ కృషి జయప్రదం కావడానికి భారతపరిశ్రమలకు ప్రోత్సాహమివ్వాలి. యంత్రాల దిగుమతికి, కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశ మివ్వాలి. భారత రాజకీయ సమస్యలు పరిష్కరించడానికి పూనుకోవాలి. ప్రజలందరి విశ్వాసం పొందిన కాంగ్రెస్—ముస్లింలీగ్ వగైరా జాతీయనాయకులతో జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి. అపుడే భారత పరిశ్రమల సంపూర్ణ సహకారం యుద్ధ కృషికి లభించుతుంది ఇన్‌ఫ్లేషన్, ధరల పెరుగుదల అపడం సాధ్యమవుతుంది. ప్రజలు విజయానికి ఎంత లేని త్యాగమైనా చేయడానికి సిద్ధపడుతారు.

మితవాదనాయకుల ప్రకటన

సర్ తేజబహదూర్ సప్రూ, ఎం. ఆర్. జయకర్ వగైరా మితవాదనాయకులు 22 వ తేదీన ఒక ప్రకటనచేశారు. దానిలో కాంగ్రెసేతర నాయకులు గాంధీజీని కలసికోడానికి అవకాశ మివ్వనందుకు ప్రభుత్వం ఆక్షేపించబడింది. అమెరికన్‌రాయబారి ఫిలిప్సుకుకూడా అదేవిధంగా అవకాశం యివ్వబడలేదు దీనివల్ల ప్రభుత్వం కాంగ్రెసునాయకులను జైళ్ళలోవుంచి, వారికి పునర్విమర్శనచేసికొనే అవకాశం కలుగజేయ లేదనీ, గాంధీజీ తన లేఖలలో విధ్వంసకచర్యలు కాంగ్రెసు కార్యక్రమం గాదని స్పష్టపరచినా, ఇండియా మంత్రి—వైస్రాయిలు పదేపదే కాంగ్రెసునాయకులు జపానుకు మొగ్గినారని నిందించడం సబబుగాదని హెచ్చరించారు. ప్రభుత్వం తన ఆరోపణలను నిష్పక్షపాతులతో కూడిన విచారణసంఘం ఎదుట రుజువైనా చేసికోవాలనీ, లేదా గాంధీజీని, తక్కిన కాంగ్రెసు నాయకులను విడుదల చేయాలనీ సవాలుచేశారు.

ఈ మితవాద నాయకులు కాంగ్రెసు బొంబాయి తీర్మానాన్ని ఆక్షేపించారు. విధ్వంసక చర్యలను ఖండించారు కూడా యుద్ధంలో మిత్రరాజ్యాలు గెలవాలని మొదటినుంచి కోరుతున్నారు అట్టి మితవాదులకే ప్రస్తుతం ప్రభుత్వం అవలంబించుతున్న పద్ధతి మీద వరున్న తుక్కపోటీ ఎంత మెటుగా తప్పించిందో పై ప్రకటన చాటుతోంది. కాని, చెవిటివాని ముందు శంఖమూదితే లాభమేముంది? సామ్రాజ్యవాద ప్రభుత్వానికి హెచ్చరికచేసినకొద్దీ అధికదర్పం

తుందా? భారత ప్రజాసీకాన్నంతటినీ జాతీయనాయకుల విడుదల కొరకు సంఘటిత పరచాలి జాతుల స్వయంనిర్ణయహక్కును గుర్తించి కాంగ్రెస్-ముస్లింలీగ్ ఐక్యతపై ఆధారపడిన జాతీయమైక్యతను నిర్మించాలి. అపుడే బ్రిటిషు సామ్రాజ్యవాదులను లొంగదీయగల్గుతాము కాంగ్రెసు నాయకులను విడిపించుకొని, కాంగ్రెసు-లీగ్ వగైరా అన్ని జాతీయపార్టీలతో కూడిన జాతీయప్రభుత్వం స్థాపించగల్గుతాం. ప్రజలందరి సహకారంతో యుద్ధకృషి యిప్పటికంటే ఎన్నోరెట్లు వృద్ధిచేయగల్గుతాం. మనదేశ తూర్పు పొలిమేరన చిటగాంగ్ వగైరానగరాలపై బాంబుల వర్షాన్ని కురిపిస్తున్న జపాన్ శత్రువును జయప్రదంగా ఎదిరించడానికి ప్రజలందరిని సమీకరించగల్గుతాము.

భారతకమ్యూనిస్టుపార్టీ మహాసభ

భారతకమ్యూనిస్టుపార్టీ ప్రథమమహాసభ యీ నెల 23 వ తేదీ బొంబాయిలో కామ్రేడ్ డాంగే అధ్యక్షతను ప్రారంభమయింది. జనరల్‌కార్యదర్శి కామ్రేడ్ జోషీ పార్టీపాలసీ యీవిధంగా వివరించారు: "అన్ని జాతులకు స్వయంనిర్ణయహక్కును గుర్తించుట ద్వారా కాంగ్రెసు - లీగ్ ఐక్యత నిర్మించుటయే జాతీయప్రభుత్వ స్థాపనకు మార్గం, అన్నిపార్టీలకు చెందిన దేశభక్తులతో కలసి విధ్వంసకచర్యలకు, పంచమాంగ దళానికి వ్యతిరేకంగాను, ఆహారసమస్యా పరిష్కారం కొరకు, జాతీయనాయకుల విడుదలకొరకు, కృషి చేస్తాము. యుద్ధావసరాలకు, ప్రజల అవసరాలకు, తగినంతగా ఉత్పత్తి చేయడానికి కార్మికవర్గంలో ఐక్యతను నిర్మించుతాము ఎక్కువ ఆహారాన్ని పండించి ప్రజలకు అన్నమిడటానికి రైతాంగంలో ఐకమత్యాన్ని నిర్మించుతాము దేశరక్షణలను బలపరచుటద్వారానే జపాను దురాక్రమణనుండి మనలను రక్షించుకోగల్గుతామనీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యాన్ని జయించ గల్గుతామనీ నమ్ముతున్నాము"

> కామ్రేడ్
> మద్దుకూరి చంద్రశేఖరరావు

తరువాత కామ్రేడ్ జోషీ కమ్యూనిస్టు పార్టీ గత 15ఏండ్లలోనూ 100 గురు సభ్యులతో ప్రారంభమై, నేడు 16 వేల సభ్యత్వంతోనూ, 2637 గురు పూర్తికాలాన్ని పార్టీపనికివినియోగించే హోల్‌టైమర్లతోనూ, కాంగ్రెసు ముస్లింలీగ్ తరువాత దేశంలో మూడవస్థానం అలంకరించే రాజకీయపార్టీగా ఎలా వృద్ధిపొందిందో తెలియజేశారు. నేడు భారతకమ్యూనిస్టుపార్టీ 8 లక్షలపారిశ్రామిక కార్మికులను, 4 లక్షలరైతులను, 88 వేల విద్యార్థులను, 41 వేల స్త్రీలను 32 వేల వాలంటీర్లను సంఘటితపరచింది.

నేడు భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరించు విధానమొక్కటే దేశరక్షణ చేయడానికి, దేశ స్వాతంత్ర్యం సంపాదించడానికి, వున్న ఒకేఒకపంథా. భారత జాతీయోద్యమం పారవ తీరాన్ని మార్గం. అందుచే కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గానికి నాయకత్వం వహించుటేగాక, భారతదేశాన్ని బానిసత్వాన్ని విముక్తిచేయడానికి, జపాన్ దురాక్రమణనుండి రక్షించడానికి సరియైన పాలసీ - కార్యక్రమం యిచ్చి ప్రజలందరినీ సమీకరించుతోంది. కమ్యూనిస్టుపార్టీ పాలసీ ఒకటే

ఐక్యమైన జాతీయపాలసీ. ఈ పాలసీక్రింద [illegible] ప్రజాసీకాన్నంతనూ ఐక్యపరచి జాతీయ[illegible] నెరవేర్చడానికి అగ్రగామిగా పనిచేస్తూంది.

మహాసభకు బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ సందేశం పంపింది. దానిలో బ్రిటిష్ కార్మికులను, ప్రజాస్వామిక హక్కులను బలపరచే ప్రజలను సమీకరించి, భారత సమస్యయెడల ప్రభుత్వం పాలసీని మార్పు కావించేటట్లు చేస్తామని ప్రతిజ్ఞచేశారు. మహాసభ [illegible] దేశరక్షణ, జాతీయమైక్యత, స్వాతంత్ర్యం, సాధించే కార్యక్రమం యిస్తుందని ఆశించుతామన్నారు.

దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీ మహాసభకు [illegible] వందనాలు పంపుతూ, భారతీయులను అవమానపరచే ప్రభుత్వశాసనాలకు ఆఫ్రికా ప్రజలు వ్యతిరేకులన్నారు. యుద్ధంలో విజయంకొరకు, స్వాతంత్ర్యం కొరకు రెండు దేశాల ప్రజలు కలసి పనిచేస్తారనే విశ్వాసం వెల్లడించారు.

నేడు ప్రపంచ ప్రజలందరికీ, ప్రపంచాన్నంతటినీ చుట్టుముట్టి దుర్భర బానిసత్వంలో ముంచాలని పోరాడుతున్న ఫాసిస్టు ముండగీడులను ఓడించడమే కర్తవ్యం. అన్ని దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు ఇదేలక్ష్యంకోసం పాటుబడుతున్నాయి. తద్వారా కమ్యూనిస్టు పార్టీలు ప్రపంచప్రజలందరి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కొరకు పోరాడుతున్నాయి. అంతేగాక, తద్వారా అవి తమ తమదేశాల స్వాతంత్ర్యంకొరకు, వివిధజాతుల స్వయంనిర్ణయహక్కుకొరకు పోరాడుతున్నాయి. తమ దేశ రక్షణకొరకు సరియైన జాతీయ పాలసీ అవలంబించుతున్నాయి. తమ దేశంలోని ప్రజలందరకు సరియైన జాతీయపంథాను చూపుతున్నాయి.

కొందరు అభివృద్ధి రోధకులు కమ్యూనిస్టులది జాతీయ పాలసీ కాదనీ, మాస్కోనుంచి ఆర్డర్లప్రకారం నడుస్తారని ఆరోపణలు చేస్తున్నారు. బ్రిటనులో లేబర్ పార్టీ నాయకులు కార్మికుల ఐక్యతకు ఇదే ఆటంకం చూపుతున్నారు. ఇండియాలో కాంగ్రెస్ సోషలిస్టులు, ఫార్వర్డు బ్లాకు, భారత కమ్యూనిస్టులపై ఈనిందలనే వేస్తున్నారు మరొకవైపు నగ్గోబెల్సు అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదు లందరకు హిట్లరు కేంద్రీకృత చేర్పాలని, మిత్రరాజ్యాలలో చీలికలు తేవాలని, వారిలు అడ్డులేకపోతే బోల్షివిజం పెనుభూతమై ప్రపంచ మంతా వ్యాపించుతుందని బెదిరించుతున్నారు. అంతే మాస్కో బెదురు జూపి వివిధ దేశాల ప్రజలలో ఐకమత్యం రాకుండా చేయడానికి లేబర్‌పార్టీ, కాంగ్రెసు సోషలిస్టు పార్టీలలోని ద్రోహులు పనిచేస్తున్నారు. అంతర్జాతీయంగా గోబెల్సు మిత్రరాజ్యాలలో చీలికలు తెచ్చి ఫాసిస్టుమేండగిళ్ళ జయించి, ప్రపంచ ప్రజలను బానిసలుగా తొక్కిపెట్టడానికి కమ్యూనిజం బెదురు చూపుతున్నారు.

ఈద్రోహుల దుష్ప్రచారానికి తావులేకుండా చేయడానికి అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దు చేస్తూ, కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ జోషీ ఈ తీర్మానాన్ని బలపరచారు. వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీలు తమ దేశ రక్షణకొరకు, ప్రపంచప్రజల స్వాతంత్ర్యం, స్వయంనిర్ణయ హక్కుకొరకు ఎప్పటివలెనే కృషి చేస్తారు.

24—5—43.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని రద్దుగావించుట

కామ్రేడ్ పి. సి. జోషి ప్రకటన (తంతిద్వారా)

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ పి. సి. జోషీ, ఈ క్రిందిప్రకటన గావించారు:

"అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీయొక్క వివిధ కాంగ్రెసుల తీర్మానాలవల్ల, నిబంధనలవల్ల, ఉదయించిన కట్టుదాట్లు, వివిధదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలకు ఇక వర్తించవని, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గం గావించిన తీర్మానాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరచుతోంది. ఫాసిస్టు అక్షదేశాలకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలోని ఈ ప్రస్తుత క్లిష్టసమయంలో, సంయుక్త రాజ్యాల మధ్య - ముఖ్యంగా బ్రిటను అమెరికా రష్యాలమధ్య అత్యంత సన్నిహిత సహకారాన్ని నిరోధించడానికి, సోవియటు వ్యతిరేక కుట్రలు జరపడానికి, ప్రయత్నిస్తున్న కొందరు, ప్రపంచ కమ్యూనిస్టు కేంద్రం మాస్కోలో ఉండటాన్ని సాకుగా తీసుకొంటున్నారు. అలాంటి విప్లవ ప్రతీఘాతకు లందరికి ఈ సూచన మంచిగట్టిదెబ్బ. ఉత్తరాఫ్రికావిజయం మూలంగా వల్ల, అంతిమయుద్ధంలో ఫాసిస్టు సామ్రాజ్య వాదులను ఐక్యంగా దెబ్బగొట్టే ప్రధానకర్తవ్యాన్ని నిర్వహించడానికిగాను, ఆయా దేశాలలోని కార్మికులను ప్రజలను ఐక్యపరచేందుకు ప్రయత్నించడని. అంతర్జాతీయ కార్యనిర్వాహక వర్గం, కమ్యూనిస్టుపార్టీలన్నిటికి ఉత్తేజకరంగా ఉద్బోధించింది. ఫాసిస్టు ప్రమాదంనుండి ప్రజలను విముక్తిగావించే పవిత్రయుద్ధానికి ప్రజలను సమీకరించుటకు గావించే స్వార్థత్యాగమూ, నవయుద్ధంలో దేశభక్తి. ఈవారు అంతర్జాతీయ పార్టీకి ఒరిపిడిరాళ్ళు.

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీపై దుష్ప్రచారానికి పునాదిని కూల్చివేయడంవల్ల, ఈ సూచన, ప్రతిదేశంలోను విశాలమైన జాతీయమైక్యతకు త్రోవదీస్తుంది; ఫాసిస్టు సామ్రాజ్యవాదులను నాశనం గావించే అంతిమదెబ్బ గొట్టడంలో, మిత్రరాజ్యాలమధ్య సంయుక్త కార్యాచరణకు దారితీస్తుంది; ప్రపంచంలోని సమస్త ప్రజల స్వాతంత్ర్యానికి తోడ్పడుతుంది. ఇదివరకెన్నడూ కనివిని యెరగని స్థాయిలో, ప్రపంచ సోషలిజం విజయం పొందడానికి పునాదిని వేస్తుంది.

యుద్ధసమీక్ష

- యూరప్‌లో కూడా
- 'డార్లన్' నాటకానికి ప్రయత్నాలు

ట్యునీషియా యుద్ధం జయప్రదంగా ముగియగానే, [illegible] మిత్రరాజ్యాలలో సంసిద్ధి [illegible] రెండోరంగంమీద కేంద్రీకరిస్తారని అందరూ [illegible] ఇదేసమయంలో ఇటు జపానుమీదకూడ [illegible] ప్రారంభమవుతుందనుకున్నారు. కాని [illegible] ఈ రెండు రంగా[illegible] మాట చెప్పాట. ఒక్కటీ విన[illegible] రెండోరంగం గురించి ఆయన చెప్పినదల్లా "జర్మనీ రష్యా మరోసారి బలాబలాలు ప్రదర్శించుకో[illegible]తున్నాయి ఇదివరకే రష్యా జర్మనీమీద ప్రమాదకరమైన దెబ్బతీసింది. అయినప్పటికీ, సోవియట్ [illegible] మరోపెద్ద ప్రయ[illegible] ఈసారి [illegible]....రష్యా మోస్తున్న [illegible] 1943 లో మరికొంత తగ్గించడానికి మనంకూడా [illegible] అవకాశమున్న లాభదాయక [illegible]

[illegible] గురించి ఆయన చెప్పిన [illegible] జపానుమీద యుద్ధం సాగించడంలో అమెరికావారికున్నంత శ్రద్ధయినా బ్రిటిష్‌వారికి లేదని ఎవ్వరూ అనుకోవద్దు. మా శరీరాల్లో శక్తి ఉన్నంతవరకు [illegible] యుద్ధం చేస్తాం...... ఇండియానుండి ఫీల్డు మార్షల్ వేవెల్, తదితర మిలిటరీ అధికారులు వచ్చారు. అందరూ కలసి స్నేహ[illegible] ఇప్పుడు [illegible] ఉన్న బ్రహ్మాండమైన సైనసమూహానికి 'జపానుమీదికి సాగండి — బర్మా రోడ్డును తెరవండి' అని ఉత్తరువు లివ్వడంమాత్రమే [illegible] వున్నవమ్మును. కాని, ఈవిషయం అంత [illegible] ఎందువల్లనంటే, ఇండియా ఈశాన్య [illegible] పర్వతాలు, అడవులు ఉన్నాయి....1942 లో [illegible] జనరల్ వేవెల్, ఇతర మిలిటరీనిపుణులకు జరిగిన సంభాషణలలో ఒకవిషయం స్పష్టమయింది [illegible] జర్మనీకి తావు [illegible] జర్మనీని ఓడిస్తే, జపాను సర్వనాశనం తథ్యము.

[illegible] చేయవలసిన ముఖ్యమయిన [illegible] లో ఉండవడానికి ఏలాంటి [illegible] 1943 లో మేము వేసుకున్న పంథులు [illegible] యుద్ధంసాగించవలసిన బాధ్యత [illegible] అట్లాంటిక్‌లో ప్రధాన బాధ్యత [illegible] నైసర్గిక, రాజకీయ [illegible] ఎంత వేగిరం వీలయితే అంత [illegible] జపాన్ ఆయుధాగారాలమీద [illegible] యుద్ధ నిర్వహణకు బాధ్యత వహిం[illegible] [illegible] సాగింది [illegible]

ఆశాభంగం

[illegible] విదేశాంగమంత్రి టి. వి సూంగ్ వాషింగ్టన్ [illegible] పసిఫిక్ విషయంలో చర్చిల్ [illegible] "[illegible]" అని అతన్నడు [illegible] అన్నట్లతను [illegible] చెప్పారు. అందులో వింతేమీ లేదు. [illegible] తరువాత జపాను అనే వాదనే ఈనాడు [illegible] ఇండియా మంచి సహాయం [illegible] కొండలు, అడవులు ఆటంకాలవుతు[illegible] మాటగానే వున్నంత [illegible] ఎంత [illegible] ఏమిలాభం.

[illegible] చెప్పిరిట్లుకోపియకుండానే [illegible] అనుకున్నవారికి, చర్చిల్ [illegible] విషయంలో కూడా ఇలాంటి ఆశాభంగం [illegible]

[illegible] ఇటలీమీద, ఇంకా [illegible] గురించి చర్చిల్ [illegible] కూడా ఇలాంటిమందే సోస్తా [illegible] అతని మాటలను బట్టి చూస్తే

భూమిమీద యుద్ధంతో పనిలేకుండా విమానాలతోనే అంతా పూర్తిచేసి, చివరకు మిగిలిపోయినది చక్కబెట్టడానికి కాల్బలాలను పంపుతారా అనిపిస్తుంది.

యూరప్ రంగంలో ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు కూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. మిత్రరాజ్యాల విమానాలు సిసిలీమీద, ఇటలీలోని ముఖ్య ప్రదేశాలమీద, జర్మనీ ఫ్రాన్సు మొదలైన దేశాలల్లోని ముఖ్య కేంద్రాలమీద, తెరపిలేకుండా బాంబులు కురిపిస్తున్నాయి ఈ మధ్య జర్మనీలోని పశ్చిమ ఆనకట్టలను రెంటింటిని బ్రిటిష్ విమానాలు పగులగొట్టాయి. ఈరెండూ ముఖ్యజర్మన్ పారిశ్రామిక ప్రాంతమైన రూర్ ప్రదేశంలోనివి. వీటిని పగులగొట్టడం వల్ల ఆ ప్రాంతంలోని పరిశ్రమలకు విపరీతమైన నష్టం కలిగింది — ఎలక్ట్రిక్‌పవర్ కేంద్రాలు కొట్టుకుపోయాయి. రైళ్ళరాకపోకలు బందైపోయింది. సుమారు 60 వేలమంది నిరాధారులయారు. బెర్లిన్‌నగరంమీదకూడా తీవ్రంగా విమానదాడులు జరుపుతున్నారు. పశ్చిమ రైన్ కేంద్రాలమీద, నౌకానిర్మాణకేంద్రాలమీద బాంబులు కురిపిస్తున్నారు.

ఈ బాంబుల వర్షం మిత్రరాజ్యాల విజయానికి తోడ్పడగలదు. నిజమే. కాని, ఈనాడు సైనిక, విమాన, నౌకాబలాలు-మూడూ పరస్పర సహకారంతో పనిచేస్తేనే యుద్ధ నిర్వహణ జయప్రదంగా సాగగలదని అనుభవంగలవారి మాటలు. కాబట్టి విమాన దండయాత్రలు ఎంతతీవ్రంగా సాగుతూన్నప్పటికీ, యూరప్ ఖండంలో భూమిమీద వెంటనే యుద్ధం ప్రారంభించకపోతే అంతిమ విజయాన్ని ఆలస్యంచేయడం అవుతుంది. ఇలాంటి ఆలస్యం ఇష్టంలేనట్లే మాట్లాడాడు చర్చిల్. "సాధ్యమైనంత త్వరలో శత్రువుతో తలపడి యుద్ధంచేయడమే మిత్రరాజ్యాల యుద్ధకార్యక్రమంలో ప్రధానాంశంగా ఉండాలి" అని చర్చిల్ తన వాషింగ్టన్ ఉపన్యాసంలో అన్నాడు.

> కామ్రేడ్
> తాపీ మోహన్ రావ్

ప్రజాద్రోహుల పోకడలు

కాని, ఇలా జరగడం అభివృద్ధి నిరోధకులకు నమ్మకంకాదు. ఇంతవరకు ట్యునీషియా యుద్ధాన్ని సాకుచెప్పి రెండోరంగం లేకుండాచేశారు. ఇప్పుడు ఈ ప్రజాద్రోహులు కొత్త ఎత్తుగడలు వేయడానికి ప్రయత్నిస్తున్నారు. హిట్లరు ఆశ్రితరాజ్యాల్లో ప్రచారం ద్వారా ఇప్పటి ఫాసిస్టు ప్రభుత్వాలను తొలగించి, తమకు అనుకూల ప్రభుత్వాలను స్థాపించుకోడానికి, ప్రయత్నించడం ఒకఎత్తు. రెండోది, పసిఫిక్కురంగం ఈనాడు అత్యధికప్రాధాన్యత పొందింది—వెంటనే ఇటు చర్యతీసుకోవాలి— ఈ విషయంలో రష్యాకూడా పాల్గొనాలి అనే భావాన్ని ప్రచారంచేసి, తద్వారా రష్యాకు ఇటుకూడా పనికల్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడుతూంది.

మొదటిఎత్తుగడ విషయంలో వీరు ఎక్కువగా ఇటలీమీద దృష్టి నిలిపినట్లుంది. జర్మన్లు ఇటలీని వదలిపోతున్నారని, ఇటలీరాజు తన కుమారుడికి రాజ్యం అప్పగిస్తున్నాడని వదంతులు తెగవ్యాపిస్తున్నాయి. ఇటలీని యుద్ధభీకరత్వాలనుండి కాపాడడానికి, ఆ దేశానికి, బ్రిటను అమెరికాలతో తిరిగి పొత్తుకుదర్చడానికి పోపు (క్రైస్తవమత గురువు) ప్రయత్నిస్తున్నాడని మరోవార్త.

ఇటలీలో ఫాసిస్టుపార్టీని వెంటనే రద్దుచేసి, ఒక మిత్రరాజ్య కమిషన్‌ని స్థాపించి, సదేశ్యలో ఇటలీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి పోపు ఒకకార్యక్రమాన్ని వేసుకుంటున్నట్లు ఒక వదంతి. ఇటలీలో సాంఘిక కల్లోలం రామన్నదట—దానిని అరికట్టడానికి పోపు ఈప్రయత్నాలు చేస్తున్నాడట.

ఈవదంతుల్లో సత్యాసత్యాలెలావున్నప్పటికీ—ఒకవిషయం మాత్రం స్పష్టమవుతూంది. లోగడ ట్యునీషియాలో ఆడిన డార్లన్ నాటకాన్ని, ఇప్పుడు ఇటలీలోకూడా ఆడడానికి మిత్రరాజ్యాల్లోని, సామ్రాజ్యవాద వర్గాలు

సిద్ధపడుతున్నాయి. అంటే, ప్రజావిప్లవాలద్వారా ఫాసిస్టు దుష్టశక్తుల్ని సర్వనాశనం చేయకుండా, ఏదో ఒక తతంగం పన్ని అభివృద్ధి నిరోధక అధికార వర్గాలను స్థాపించడానికి పన్నాగాలు పన్నుతారన్న మాట. అంతరించనున్న తమ సామ్రాజ్యవాదానికి మరో పట్టుగొమ్మను సంపాదించుకోడానికి ప్రయత్నిస్తున్నారన్న మాట.

చైనావిషయంలో

ఇక పసిఫిక్కు యుద్ధరంగంలోకి రష్యానుకూడా లాగడంకోసం ఈ ప్రజాద్రోహులు చైనావల్ల ప్రజా సామాన్యానికిగల అదనాభిమానాలను ఉపయోగించ జూస్తున్నారు. చైనా చాల బాధపడిపోతూంది — ఆ బాధను వేగిరం తొలగించాలి, అందుకు మిత్రరాజ్యాలన్నీ వెంటనే పసిఫిక్కులో యుద్ధం ప్రారంభించాలి అని వీళ్ళనాడు చైనామీద ప్రేమనుకురిపిస్తున్నారు. జపాన్ మీద విమాన దండయాత్రలకు సైబీరియాలోని విమానాశ్రయాలను ఉపయోగించుకోనివ్వాలని రూజువెల్టు స్టాలిన్‌ని కోరాడని ఒకవార్త బయలుదేరింది.

చైనాకు తక్షణ సహాయంకావాలి — ఎవ్వరూ కాదనలేరు. ఆసహాయం రెండువిధాలుగ జరుగగలదు. సైబీరియాను కేంద్రంగా ఉపయోగించి జపానుమీద దండయాత్ర ప్రారంభించడం ఒకమార్గం. రెండోది ఇండియాను కేంద్రంగా వుపయోగించి జపానుమీద దండయాత్ర ప్రారంభించడం ఒకమార్గం. రెండోది ఇండియాను కేంద్రంగా ఉపయోగించి, బర్మాను విముక్తిచేసి, బర్మారోడ్డుద్వారా చైనాలోకి సేనాసమూహాలనుపంపి, జపానుమీద దండయాత్ర ప్రారంభించడం. యూరప్‌లో చేతినిండా పని పెట్టుకొని వున్న రష్యాకు, ఇటుకూడా పని కలిగించడం, రష్యాను క్లిష్టపరిస్థితిలో పెట్టడ మవుతుంది.

అలాకాకుండా, ఇండియా ద్వారా పని సాగించాలంటే, ఇండియాసమస్యను సక్రమంగా పరిష్కరించనిదే అది జరగదు. ఈపద్ధతికి అభివృద్ధి నిరోధకులు బద్ధ విరోధులు. ఈమార్గం ద్వారా చైనాకు సత్వర సహాకారం చేయడానికి వున్న ఒకేఒక ఆటంకం ఈ విముఖత్వమేగాని, చర్చిల్ చెప్పినట్లు కొండలు, అడవులు ఎంతమాత్రం కాదు. మహారాజ్యాల కార్యక్రమాలకు కొండలు, అడవులు ఆటంకాలు కాగలవనడం నిజంగా హాస్యాస్పదం. అభివృద్ధినిరోధకులకు ఇండియాసమస్యను పరిష్కరించడం ఎంత యిష్టం లేదో, పసిఫిక్కు యుద్ధకూపంలోకి రష్యాను కూడా లాగడం అంత యిష్టం.

బ్రిటిష్ అమెరికన్ అభివృద్ధి నిరోధక వర్గాలు ఇలాంటి ఎత్తుగడలు పన్నుతూండడానికి కారణం, యూరప్‌లో కట్ట తెంచుకోడానికి సిద్ధంగావున్న ప్రజావిప్లవాలే. ఈవిధంగా ఈవారం సంఘటనలను పరిశీలిస్తే తేలే విషయాలు:

బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదవర్గాలు, యూరప్‌లోకూడా డార్లన్‌నాటకాలాడడానికి ప్రయత్నించడం; విమాన దండయాత్రలతోనే కాలం గడుపుతూ, రెండోరంగాన్ని ఇంకా ఆలస్యం చేయడానికి ప్రయత్నించడం; ఇండియాసమస్యను పరిష్కారం చేయకుండా అలాగే ఉంచి, పసిఫిక్కురంగంలో ప్రజాసానుభూతితో సంబంధం లేకుండా కేవలం మిలిటరీ బలంమీదనే ఆధారపడుతూ, రష్యానుకూడా రంగంలోకి లాగడానికి ప్రయత్నించడం.

నేటి పరిస్థితులు

ప్రపంచరంగంలో అక్షరాజ్యాల ఆగడాలు అంత మొందే రోజులు దగ్గరపడుతున్నాయి. అదే సమయంలో అభివృద్ధినిరోధకుల ఆటలనుకూడా అరికట్టడానికి ప్రజాశక్తులు జాగ్రత్తపడాలి.

ఫాసిస్టురాజ్యాలు తమంతట తాము ప్రజాసత్వానికి లొంగిపోవడం అసంభవం. అలా లొంగిపోవడంకోసం కాచుకొని కూర్చోవడం అక్షరాజ్యాలకు [illegible] వ్యవధి నివ్వడమే అవుతుంది. ఫాసిస్టు దుష్టశక్తుల్ని యుద్ధరంగంలో చావగొట్టి సమూలనాశనం చేసిననాడే ప్రపంచంలో ప్రజాశాంతి ఏర్పడగలదనే విషయాన్ని మరిచిపోకూడదు.

వాషింగ్టనులో రూజువెల్టు చర్చిలు సంప్రదింపుల ఫలితం త్వరలో బయటపడనుంది. అదే సమయంలో, రూజువెల్టు స్టాలిన్‌కి పంపిన జాబుకి జవాబు కూడా రావచ్చును. ఈ రెండింటిని బట్టి ప్రజాయుద్ధమహా కార్యక్రమాన్ని నిర్ణయించుకోవలసి ఉంది.

రెండోరంగానికి యూరప్ సిద్ధంగావుంది. మిత్రరాజ్యసేనలు ఫ్రాన్సులో అడుగుపెట్టడం తడవుగా ఫ్రెంచిప్రజలందరూ వాళ్ళ సేనల వెనుక విజృంభిస్తారని ఫ్రెంచి కమ్యూనిస్టు ప్రతినిధి ప్రకటించారు. ఈ ఫ్రెంచి ప్రజాఉద్యమాన్ని సక్రమమార్గాన నడపడానికి మిత్రరాజ్య సేనలుమాత్రమే చాలవు - ఫాసిస్టు ప్రతికూల ఫ్రెంచివర్గాల ఐక్యతకావాలి ఇంతవరకు డిగాల్ జిరో ఐక్యత కుదరలేదు. జిరో, డిగాల్ మధ్య మాటపట్టు, ప్రతి మాటలు జరుగుతున్నప్పటికీ, ఎప్పటికప్పుడు జిరో, అతని వెనుకవున్న అభివృద్ధి నిరోధక వర్గాలు, ఈ ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్నారు. విష్షటి వార్తలను మొత్తం లోగడ విషీప్రభుత్వంక్రింద ఉద్యోగం చేస్తూ, ఈ మధ్య తొలగించబడిన వారందరికీ జిరో మళ్ళీ వుద్యోగ అవకాశాలు కలిగిస్తున్నట్లుంది. అంతే ఫాసిస్టు ప్రతికూల ఫ్రెంచి ఐక్యతకోసం కృషిచేయడానికి బదులు, జిరో ఫాసిస్టు అభిమానులను బలపరచడానికి సిద్ధపడుతున్నాడన్నమాట ఇలాంటిపోకడలను అరికట్టి, ఫాసిస్టు ప్రతికూల సంఘటనను బలపరచి, అమెరికాను, పోలెండు మంత్రివర్గంలాంటి అభివృద్ధి నిరోధకులను అధికార స్థానాల్లోంచి వేగిరం తొలగించడానికి అమెరికన్, బ్రిటిష్ ప్రజానీకం కృషి చేయాలి.

యుద్ధరంగంలో

త్వరలో సోవియట్ రంగంలో తీవ్ర సంఘటనలు ప్రారంభం కానున్నాయని మిలిటరీ విశేషకులవార్తలు. సోవియట్ విమానదళాలు శత్రుస్థానాలను తీవ్రంగా మర్దిస్తున్నాయి. లిసిచాన్స్క్ దగ్గర సోవియట్ సేనలు కొత్తగా ఆక్రమించుకొన్న స్థానాన్ని ఇంకా విస్తరించుకొంటున్నాయి. నొవోరోసిస్క్ దగ్గర మరికొంత ముందుకుపోయాయి ఎప్పుడు, ఎక్కడ రెడార్మీ విజృంభిస్తుందో దేవుడా అని నాజీలు గోలెత్తుతున్నారు. ఆదెబ్బను కాచుకోడానికి తీవ్ర సన్నాహాలు చేస్తున్నారు.

ఇటు పసిఫిక్‌లో, అమెరికన్ సేనలు అటూ దీవిని ఆక్రమించుకొని, జపాన్‌మీద దెబ్బతీయడానికి తగిన విమానాశ్రయాలు సంపాదించుకుంటున్నాయి. పసిఫిక్కు రంగమంతటా మిత్రరాజ్యాల విమానాలు విహరిస్తూ జపాన్ కేంద్రాలమీద తీవ్రంగా బాంబులు కురిపిస్తున్నాయి. అటు యూరప్‌లోను, ఇటు పసిఫిక్కులోను చరిత్రాత్మక ఘటనలు ప్రారంభం కానున్నాయి.

మన కర్తవ్యం

ఇదేసమయంలో ఇండియాకు యుద్ధ ప్రమాదం మరింత తీవ్రమయింది అరకాన్‌రంగంలో, జపాన్ సేనలు మన సరిహద్దుకు సమీపంలో వచ్చి కూర్చున్నాయి. చిటగాంగ్‌మీద ఈవేళ విమానదాడి జరిగింది—ఇది ఆనగరంమీద 26 వ దాడి. పసిఫిక్కులో మిత్రరాజ్య వ్యూహం బిగుసుకుంటూండడం చూస్తూ జపాన్ ఊరుకోదు. ఈవ్యూహంమీద ఎక్కడో ఒక దగ్గర దెబ్బతీయడానికి తప్పకుండా ప్రయత్నిస్తుంది. ఇండియా ఈవ్యూహంలో అతిబలహీనస్థానం. మనల్ని సంఘటితపరచగల జాతీయ నాయకులు జైళ్ళలో మగ్గుతున్నారు. జాతీయైక్య సంఘటనను వేగిరం సాధించి, వారిని విడుదల చేసుకోకపోతే ప్రమాదం తప్పదు.

ప్రజాశక్తులకు విజయం చేకూర్చ గలవిగా వీటిని వినియోగించుకోడానికి ప్రజలు సంఘటితం కావాలి.

24—5—43.

కరువునివారణకు పాటుపడితే - వెళ్లగొడతామంటున్నారు అధికారులు

[illegible] కరువునివారణకు తోడ్పడుటకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం వాలంటీర్లను పంప నిశ్చయించింది. ఆప్రకారం కర్నూలుకు 6 మంది, అనంతపురం 8 మంది, కర్నూలు 6 గురు, కడప యిద్దరూ పంపబడ్డారు. వీరు కరువు క్యాంపులవద్ద పని చేస్తున్నారు. కూలీలకు అనేకవిధాల సలహాలిస్తూ, అధికారులకు కూలీలకష్టాలను గూర్చి తెలియచేస్తూ, ఎన్నో విధాల తోడ్పడుతున్నారు.

కాని, స్థానికప్రభుత్వాధికారులకు వీరక్కడ ఉండటం కష్టమయింది. వీరు వాలంటీర్లను అనేకవిధాల బెదిరిస్తున్నారు. కర్నూలుజిల్లా, పత్తికొండ తాలూకా వి. అగ్రహారం ఫామిన్‌క్యాంపులో పనిలో చేర్చుకోకుండా పంపించివేసిన కూలీలను వెంటబెట్టుకొని, [illegible] 20-5-43 వ తారీకు [illegible]వద్దకు వెళ్ళి, వారిని కూడ చేర్చుకోమని చెప్పారు. [illegible] కూలీలను కొట్టారు, తర్వాత వాలంటీరును కూడ కొట్టారు. బొల్లవరంలో వర్కరు వి. గోవిందరావు 7-5-43 తేదీన ఉదయం టీకూడ పుచ్చుకున్నపుడు ఏ. డి. సబ్‌ఇన్‌స్పెక్టరు, టీకూడ [illegible] గోవిందరావుకు అన్నము పండి పెట్టవద్దని, పండిపెడితే, అరెస్టు చేస్తామని, బెదరించారు. తర్వాత గోవిందరావు వస్తు వరకు ఉంది. మీరు వెళ్ళిపోవలసింది, లేకుంటే [illegible] అని బెదరించారు తర్వాత గోవిందరావు [illegible]. అందులో రైతుసంఘ పత్రికలు పుస్తకాలు. "ఆహారసమస్య" పుస్తకం తప్ప మరేమీ లేకుండటచే వెళ్ళిపోయారు.

[illegible] అధికారుల దౌర్జన్యం మరింత [illegible] అపుడు మొదటమండి [illegible] వెళ్ళిపొమ్మని [illegible] వెళ్ళగొడ[illegible]. ఈనెల 13 వ తేదీ, యువ [illegible] కర్నూలుజిల్లా కలెక్టరు, జిల్లాబోర్డు అధ్యక్షుడు, [illegible] వచ్చారు. కలెక్టరు కూలీలను పిలిపించారు. కూలీలు ఎక్కువమందిని, కష్టాలు చెప్పుకొంటూ వర్కర్ను తీసికొచ్చారు. ఎంతకూలి గిట్టుతోందని పీరిని కలెక్టరుగారు అడిగితే, 0-2-0 కన్న ఎక్కువ గిట్టుటలేదని కూలీలు ఏకకంఠంతో చెప్పారు. తర్వాత కంట్రాక్టరును అడిగితే 0-3-0 గిట్టుతోందని ఒకరూ, 0-5-0 గిడుతూందని ఒకరూ చెప్పారు. తరువాత జిల్లాబోర్డు అధ్యక్షుడు కూలీలను ఒక్కొక్కరిని ఎంత గిడుతూందని అడుగగా, అందరూ 0-2-0 మాత్రం గిడుతూందన్నారు. ఇదేమిటని జిల్లాబోర్డు అధ్యక్షుడు కలెక్టరుగారిని అడుగగా, ఆయన కంట్రాక్టర్లను పిలిపించి మందలించారు. తరువాత మరునాడు 14-5-43 న సబ్‌ఇన్‌స్పెక్టరూ, ఒక కానిస్టేబులూ వచ్చి, "డిప్యూటీసూపరెంటెండెంటు వచ్చాడు. మిమ్ములను రమ్మంటున్నారు" అని వర్కర్లు ముగ్గురిని తీసికొని వెళ్ళారు. డెప్యూటీసూపరెంటెండెంట్లు, మీరు వెంటనే వెళ్ళిపోవలెనని చెప్పారు. తరువాత వర్కర్లు, సబ్‌ఇన్‌స్పెక్టరూ వర్కర్లున్న బసవద్దకు వచ్చి, ఏ. ఆర్డరూ లేకుండానే, వ స్తువులను తీసికొనివచ్చి దిగబెట్టి పోయారు.

కరువు పనులవద్ద పనిచేయు వాలంటీర్లపై యీ జబర్దస్తీ ఎందుకు? ఒకప్రక్క కరువుపనులు పెట్టించి ప్రజలకు తోడ్పడుతున్నామని చెప్పుకుంటూ, ఆకరువు పనులవద్దనే కూలీలకు తోడ్పడుతూ, అధికారులకు సలహాలిస్తూ, కరువునివారణకు తోడ్పడే వాలంటీర్లపై యిలా దౌర్జన్యం చేయటం స్థానిక ప్రభుత్వోద్యోగుల యొక్క సంకుచితదృష్టిని బట్టబయలు చేస్తోంది.

ఇలా వాలంటీర్లపై దౌర్జన్యం చేయటంవలన యీ ఉద్యోగులు కరువునివారణకు తోడ్పడక పోవటయే గాక, యింకా కష్టాల పదిలంచేస్తున్నారు. ఇకముందైనా అధికారులు తమ దౌర్జన్యాలను మాను కొని, కరువుపనుల వద్ద వాలంటీర్లసహాయం పొందుతూ, కూలీలకు తగు వసతులు కలుగచేస్తూ కరువునివారణకు తోడ్పడాలని హెచ్చరిక. ప్రజలు కూడ యీ వాలంటీర్లకు సహాయపడుతూ వీరి సహాయం పొందుతూ, కరువునివారణకు పనిచేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
చెరుకూరి చలపతిరావు,
ఆఫీసుమానేజరు,
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

పెళ్లి కట్నాలు

నందిగామ(మైలవరంజిల్లా)లో, గరికపాటివేంకట సుబ్బారావు, తన వివాహసమయంలో కమ్యూనిస్టుపార్టీకి 20 రూపాయలు ఒక కర్పూరకాయతో తపం పాకట్లో పెట్టి ఇచ్చారు. పెండ్లిసమార్తె తండ్రి ఉప్పు వెంకటప్పయ్య 10 రూపాయలు విరాళమిచ్చారు. పెండ్లికుమారుడిచ్చిన కర్పూరకాయను పాటకుపెట్టగా, కామ్రేడ్ కిలారు వెంకట్రామయ్య అయిదురూపాయిలకు గెలిచి, అకాయను తిరిగి ఇచ్చివేశాడు. దానిని మళ్ళీ పాటకు పెడితే గ్రామయువజనసంఘ కార్యదర్శి 1-4-0 పాడి గెలిచాడు.

తాతగారి విరాళం

గుంటూరుజిల్లా, మందడంలో ఉప్పు వెంకటప్పయ్యగారు తనకుమారుని పెండ్లిసందర్భంలో జిల్లా రైతుసంఘానికి 15 రూపాయలు విరాళమిచ్చారు. పెండ్లి కుమారుని తాత మాతక్కి నాగయ్యగారు కమ్యూనిస్టుపార్టీకి అయిదు రూపాయిలిచ్చారు.

116 ర్ల కట్నాలు

ఉప్పులూరులో గన్నే రాజగోపాలరావు. పార్వతుల వివాహసందర్భంలో, కృష్ణాజిల్లా రైతుసంఘానికి 30 రూపాయలు, బెజవాడ తాలూకారైతుసంఘానికి 10, తాలూకా యువజనసంఘానికి 10, తోట్లవల్లూరు గ్రామ యువజన సంఘానికి 10, కమ్యూనిస్టు పార్టీ బెజవాడ తాలూకా కమిటీకి 25, రాయలసీమ కరువునివారణ నిధికి 11-మొత్తం 116 రూపాయలు వధూవరులు విరాళాలిచ్చారు. పెండ్లికి వచ్చిన పెద్దలంతా కలిసి రాయలసీమ కరువునివారణకు 10 రూపాయలిచ్చారు.

పూలదండలు 116 ర్లకు పాట

తెనాలిలో 17 వ తేదీని యస్. యన్. రాయ్, రాజ్యలక్ష్మీదేవుల వివాహం జరిగింది. రాయలసీమ కరువునివారణనిధికి వధూవరులు 50 రూపాయలు వాగ్దానం చేశారు. ఆంధ్రకమ్యూనిస్టుపార్టీకి 50, జిల్లా పార్టీ కమిటీకి 100, జిల్లా యువజనసంఘానికి 10, తెనాలి పట్టణ యువజనసంఘానికి 10, జిల్లామహిళా, వ్యవసాయకూలీ, సంఘాలకు చెరి 10, తాలూకారైతు సంఘానికి 10, బాలసంఘానికి 5, వధూవరులిచ్చారు.

వివాహసందర్భంలో వధూవరులకు మొత్తం 50 పూలదండలు వేశారు. రాయలసీమ కరువు నివారణ నిధికి వీటిలో 6 దండలు పాటకు పెట్టగా 116 రూపాయలు వసూలయినవి.

అంపాపురంలో అన్నే పూర్ణచంద్రరావు, విమలల వివాహ సందర్భంలో బెజవాడతాలూకా కమ్యూనిస్టు కమిటీకి 15రూపాయలు విరాళమిచ్చారు.

పసుమర్రులో

గుడివాడ తాలూకా పసుమర్రు వాస్తవ్యుడు కామ్రేడ్ ఎర్నేని అంకినీడు తన వివాహసమయంలో కమ్యూనిస్టుపార్టీకి పదిరూపాయలూ, రాయలసీమ కరువు నిధికి అయిదురూపాయలూ, విరాళమిచ్చారు.

ఒంగోలు తాలూకా యువజనసంఘ ఆర్గనైజరు కామ్రేడ్ యం. కేశవులు, హనుమాయమ్మల వివాహం, ఒంగోలు తాలూకాపార్టీ కమిటీ ఆఫీసులో జరిగింది. వధూవరులు ప్రజాశక్తి ఆఫీసుకు రెండు రూపాయిలు, రాయలసీమ నిధికి రెండు, స్థానిక మ్యునిసిపల్ పనివారలసంఘానికి ఏడు, రూపాయిలు విరాళాలిచ్చారు

ఈ నెల 12 వ తేదీని రాజమండ్రిలో పిల్లాడి అంజనేయులు, తన వివాహసందర్భంలో ప్రజాశక్తికి అయిదు రూపాయిలు, పార్టీకి పది రూపాయిలు, రాయలసీమ నిధికి అయిదురూపాయిలు విరాళ మిస్తానని వాగ్దానం చేశారు.

ఈ నెల 15 వ తేదీని నెల్లూరులో అమంచర్ల పురుషోత్తమరావు, తన వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి అయిదు రూపాయిలిచ్చారు.

రామచంద్రపురం తాలూకా కూర్మ మల్లవరం గ్రామంలో కామ్రేడ్ డి. వెంకట్రావు, సుబ్బాయమ్మల వివాహం జరిగింది. కమ్యూనిస్టుపార్టీకి 20 రూపాయిలు, రైతుసంఘానికి అయిదు రూపాయిలు వధూవరులు విరాళాలిచ్చారు.

గుంటూరుజిల్లా, నర్సాయపాలెంలో శ్రీ మొవ్వ రంగయ్యగారి వివాహ సందర్భంలో కామ్రేడ్ మోటూరి ఉదయం బుర్రకథ చెప్పింది. వధువు మహిళా సంఘానికి 20 రూపాయిలు, రాయలసీమ

రాజమండ్రిలో అభ్యుదయ రచయితల సంఘం

రాజమండ్రిలో ఆంధ్ర అభ్యుదయ రచయితల [illegible] సమావేశం శ్రీ [illegible] గింది. శివరావు, కామేశ్వరభట్లు, మామిడి [illegible] గార్లు తమ రచనలను చదివి వినిపించారు.

స్థానిక అభ్యుదయ రచయితలసంఘాన్ని [illegible] మామిడి అప్పారావుగారిని అధ్యక్షుడుగాను, [illegible] గారి నరసింహారావుగారిని కార్యదర్శిగాను [illegible]న్నారు. లిఖితపత్రికనొకదాన్ని నడుపుటకు [illegible] దానికి శివరావుగారిని సంపాదకుడుగ ఎన్నుకున్నారు.

నిధికి ఒక రూపాయి విరాళమిచ్చారు. [illegible] ప్రముఖులు శ్రీమువ్వలనేని రామా[illegible] అయిదురూపాయిలిచ్చారు. పెండ్లికి వచ్చిన [illegible] పెద్ద 8-6-0 వసూలయింది.

221 రూపాయిల విరాళాలు

వీరులపాడులో 16 వ తేదీని కామ్రేడ్ [illegible] భాస్కరరావు (నందిగామ తాలూకా [illegible] కమిటీ కార్యదర్శి). కామ్రేడ్ రాజ్యలక్ష్మి [illegible] యంలో వావిరెడ్డి మల్లయ్యగారు (వరుని తండ్రి), [illegible] బండ్ల కోదండరామయ్యగారు (వధువు అన్న). [illegible] వరు కలిసి, కమ్యూనిస్టుపార్టీకి రు. 135 లు. [illegible] పాడు గ్రంథాలయానికి 31. వీరులపాడు గ్రామ [illegible] సంఘానికి 5. వీరులపాడు గ్రామమహిళాసంఘానికి [illegible] నందిగామతాలూకా రైతుసంఘానికి 15, నందిగామ తాలూకా యువజనసంఘానికి 5. నందిగామ తాలూకా విద్యార్థిసంఘానికి 5, అభ్యుదయ రచయితల సంఘానికి 5, రాయలసీమ కరువునివారణనిధికి 12-మొత్తం 221 రూపాయలిచ్చారు.

భావి ఆంధ్రపౌరులు సంఘటితమౌతున్నారు

చలేచలోరె నవ్‌జవాన్, అంటూ బాలసంఘాల కెరటాలు దీని అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. ఈఉద్యమం ప్రారంభించడంతో ఆంధ్ర బాల బాలికల జీవితంలోను, తద్వారా ఆంధ్ర సామాజిక జీవనంలోను ఒక కొత్త అధ్యాయం ప్రారంభమయింది. క్రమశిక్షణతో కూడుకొన్న నిత్యజీవనాన్ని ఈసంఘాలు తమకు అలవాటు చేస్తాయని, దానివల్ల తామెంతైనా అభివృద్ధి పొందవచ్చునని బాల బాలికలు గుర్తిస్తున్నారు. అందుకే ఈసంఘాల్లో విరివిగా చేరుతున్నారు; కొత్త ప్రాంతాల్లో సంఘాలు స్థాపించుకొంటున్నారు.

వెల్దిపాడు గ్రామం (గన్నవరం తాలూకా) లో, ఈనెల 13 వ తేదీని 32 మంది బాల బాలికలు సమావేశమయారు. కామ్రేడ్ పిడికిటి వెంకటేశ్వర్రావు సభకు అధ్యక్షుడు. "కదనభూమికేగుదాం," మొదలయిన గీతాంతో సభ ప్రారంభమయింది. అతర్వాత అధ్యక్షుడు బాలసంఘాలనుగురించి వాటి నిబంధనలు, కార్యక్రమం, ప్రతిజ్ఞలు గురించి వారికి అర్థమయేలా మాట్లాడారు. అమితోత్సాహంతో బాలబాలికలు నిబంధనల కంగీకరించి ప్రతిజ్ఞ తీసుకున్నారు. తరువాత జరిగిన ఎన్నికలలో వేములపల్లి వీరభద్రయ్యను అధ్యక్షునుగాను, వరిటాల అన్నపూర్ణను కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

కొయ్యగూరపాడులో

వెల్దిపాడుకన్నా రెండు రోజులు ముందు, కొయ్యగూరపాడులో పిడికటి వెంకటేశ్వర్రావుగారిఅధ్యక్షతన బాలబాలికలసభ జరిగింది. ఆగ్రామంలోకూడ బాల సంఘం ఏర్పడింది. కొరివి వెంకటేశ్వర్రావు అధ్యక్షుడుగాను, దాసరి వెంకటసుబ్బయ్యకు కార్యదర్శిగ ఎన్నుకున్నారు.

ఈనాటి పిన్నలు రేపటి పెద్దలు

రామసముద్రంలో కొద్దిరోజులక్రిందట బాలబాలికల సమావేశం జరిగింది. అధ్యక్షుడు కామ్రేడ్ వాలేశ్వర రావు. ఉన్నతనంమంది బాలబాలికలు సక్రమ మార్గంలో పెరగాలని, అలా పెరక్కపోతే పెద్దయిన తర్వాత మంచి మార్గాలకు రావడం కష్టమని, ఉపన్యసించారు. దేశాన్నిగురించి, దేశభక్తులనుగురించి చిన్నప్పటినుంచి తెలుసుకొంటుండాలన్నారు. [illegible] విన్నతరువాత బాలబాలికలు ఏకగ్రీవంగా సంఘ ప్రతిజ్ఞను తీసుకొని సంఘాన్ని ఏర్పరచుకొన్నారు. చెంగలరాయశెట్టిని అధ్యక్షునిగాను వీరరాఘవులును, పార్వతమ్మని, కార్యదర్శి, సహాయకార్యదర్శులుగను ఎన్నుకున్నారు. ప్రతి శనివారం ఆటల పోటీలు జరపడానికి, ప్రతి ఆదివారం సమావేశమయి చర్చలు జరపడానికి నిశ్చయించారు.

కాకినాడలో

కాకినాడలో 14 వ తేదీని బాలబాలికలసభ జరిగింది సుమారు వందమంది సభకు వచ్చారు. సభలో 6 సంవత్సరాల బాలురు ముగ్గురు జాతీయ గీతాలు పాడారు. 50 మంది సభ్యులతో బాల సంఘం ఏర్పడింది. సభలో పాల్గొన్న బాలురందరూ ఒక్కొక్కఅణా చందా వేసుకొని, సభానంతరం టీపార్టీ విందు చేశారు.

జొన్నపాడులో

ఇటీవల జొన్నపాడులోకూడా బాలబాలికల సమావేశం జరిగింది. 70 మంది సభలో పాల్గొన్నారు. నిబంధనలు, కార్యక్రమం, ప్రతిజ్ఞలు వివరణ జరిగిన తరువాత బాలసంఘ ఎన్నికలు జరిగాయి. యస్. రామచంద్రారెడ్డిని అధ్యక్షునిగను, కె. రామకృష్ణారెడ్డిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

రాయలసీమ నిధికి బాలసంఘం వసూలు

తెనాలి బాలసంఘం, రాయలసీమ నిధికి మూనెడు బియ్యం అణా డబ్బులు వసూలుచేసింది.

ఆంధ్రదేశంలో ఆహారసమస్య

గతదినముల లో జిల్లాకలెక్టరువద్దకు రాయబారం వెళ్ళిన [illegible] కడపలో 6 డిపోలు కొత్తగా ఏర్పాటు చేస్తామన్నారు. కాని ఫలితం శూన్యం. ఉండే డిపోలవద్ద పోలీసుల దౌర్జన్యం ఎక్కువగాఉంది. 13 వ తేదీన ఒక డిపోవద్ద పోలీసులు బెత్తంతో బాదిన దువలన ఒక [illegible] దెబ్బతగిలి రక్తంకారింది. కంటికి దెబ్బతగిలింది. ఒకతన్ని చెంపెమ్మచే కొట్టాడు ఈ [illegible] గలాటాలు డిపోలదగ్గర జరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే చౌకడిపోలను ఎక్కువగా ఏర్పాటుచేయాలి.

[illegible] పులివెందల, కమలాపురం తాలూకాల్లో ప్రజలు తీవ్రమైన క్షామపరిస్థితులకు గురియై ఆకలిబాధతో అవస్థపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే కరువుపనులు ప్రారంభించాలి. విరివిగా చౌకడిపోలను ఏర్పాటుచేయండి ధాన్యం సప్లయిచేయాలి.

[illegible] తాలూకా అయినా, [illegible] బియ్యం కరువెక్కువయింది. ప్రతిరోజు ఉన్న ఒక్క డిపోవద్ద వందలకొద్దీ జనం మూగుతున్నారు. సరుకు అందక, పాపం కాలానికి ఖాళీబుట్టలతో వచ్చినదారే పట్టుతున్నారు. ప్రజలలో అశాంతి [illegible] వెంటనే అధికారులు సరుకు సప్లయి చేయించాలి.

గుడివాడలో ఒక చౌకడిపో ఏర్పాటు చేశారు. బియ్యమూ, మిర్చి, వుల్లి, చింతపండు, నూనె, ఉప్పు మొదలైన సరుకులమ్ముతున్నారు, క్రొక్కిసలాటలు జరగకుండా, సరుకు అందరికీ అందుబాటులో ఉండే టట్లు, వాలంటీర్లు కృషిచేస్తున్నారు.

[illegible] రామసముద్రంలో రెండుపార్టీ [illegible] అయినా ఆహారసమస్యా పరిష్కారం కోసం ఆహారకమిటీని ఏర్పాటుచేయడానికి రెండు పార్టీలు అంగీకరించాయి. ఏప్రిల్ 28 తేదీన సరుకు సప్లయి చేయించమని కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళారు.

కృష్ణాజిల్లా ఆత్కూరులో కిరసనాయిలుదొరక్క ప్రజలు అవస్థపడుతున్నారు. గ్రామరైతుసంఘంవారు లెక్క [illegible] ఉన్న 693 కుటుంబాలకు [illegible] ఏర్పాట్లు చేశారు. వర్తకులు అంగీకరించారు. కాని, రివెన్యూ ఇన్‌స్పెక్టరు రైతు సంఘం చెప్పినట్టు చేయవద్దని, వర్తకులకు మరో [illegible] వచ్చిన మానెడు 30 రోజులకు [illegible] నూనె అరోజు అమ్మి సంతకాలు చేయించమన్నారు. కాని, ఈపద్ధతివల్ల లెక్కలు [illegible] చేయటానికి అనేక చిక్కులున్నాయి. [illegible] రైతుసంఘం సూచనలనే అమలు పెట్టారు. క్రమంగా కిరసనాయిలు పంపకం జరుగుతోంది.

[illegible]కోటలోకూడ కిరసనాయిలు పంపకం [illegible] [illegible] దారిద్ర్యాలు సప్లయిఅవుతున్నా బయటకడేట బజారొద్దే ఆది కూడా బంధువులకూ, మొగమాటస్తులకూ సరిపోతు ది. కిరసనాయిలు అందరికీ అందుబాటయ్యేటట్లు అధికారులు ఏర్పాటు చేయాలి.

సంఘటితశక్తి ఆహారసమస్యను పరిష్కరిస్తుంది

విశాఖపట్నం పోర్టు అండ్ హార్బరు వర్కర్సుకు 5 నెలలక్రిందట చౌకడిపోద్వారా బియ్యం. పంచదార మాత్రమే సప్లయి చేయబడుతుండేవి ద్యాదన్నారు కార్మికులు నిరంతర ఆందోళన ఫలితంగా ఆటా, గోధుమ లేక బియ్యం 40 శేర్లూ, పప్పు 5 శేర్లూ, నెయ్యి 2 శేర్లూ, వంటనూనె 4 శేర్లూ, ఉప్పు 3 శేర్లూ, చింతపండు 5 శేర్లూ, పంచదార 3 శేర్లూ, మిర్చి 2 శేర్లూ సప్లయి చేస్తున్నారు.

ఇప్పటికి కిరసనాయిల్ సప్లయి చేయబడ్డంలేదు. కొద్దికాలంలో సప్లయి చేయిస్తామని అధికారులు వాగ్దానం చేశారు.

బి. యన్. ఆర్. వర్కర్లకు కూడ ఇదేవిధంగా రేషన్ ఇమ్మన్నారు. కాని, అక్కడికంటె హెచ్చు ధరలు పుచ్చుకొంటున్నారు.

యమ్. యస్. యమ్. వర్కర్ల కసలు డిపోయే లేదు. బి. యన్. ఆర్. డిపోలలో వీరికి సప్లయి చేయబడదు. వెంటనే ప్రభుత్వం యమ్. యస్. యమ్. వర్కర్లకు చౌకడిపోలు పెట్టించాలి.

విశాఖపట్టణం జనసామాన్యానికి ధాన్యం సప్లయి చేసేందుకు 4 బియ్యం డిపోలు స్థానికచైర్మన్‌గారు పెట్టించారు. ఇదికాక ఇకో యిద్దరు వర్తకుల దుకాణాలున్నాయి. ధర నిర్ణయం లేదు. ప్రస్తుతం రు 1కి 3 శేర్ల పావు ఇస్తున్నారు. నిర్ణీతసమయాల్లో డిపోలు తెరవకపోవడంవల్ల వందలు వందలు వచ్చి గంటల తరబడి నిలబడిపోతున్నారు. కిరసనాయిలు విషయములో కూడ ఇంతే. 4, 5 కంటె ఎక్కువ డిపోలు లేవు. ఉన్నచోట 1 గంట ఎప్పుడో వారి చిత్తంవచ్చినప్పుడు మాత్రమే సప్లయి చేస్తారు.

ప్రజారక్షణదళం కృషి

ప్రతిదినం, కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజ్ చేసిన ప్రజారక్షణదళ వాలంటీర్లు డిపోలవద్దకు వెళ్ళి ప్రజలలో దొమ్ములాటలు, అలజడిలేకుండా, బియ్యాన్ని సప్లయి చేయిస్తున్నారు.

ఈపట్టణానికి 3 మైళ్ళలో ఉన్న రామమూర్తిపేట, కంచరిపాలెం, గ్రామాలలో ప్రజారక్షణ సంఘం ఏర్పరచబడింది. 4 గురు సభ్యులుగల వర్కింగ్ కమిటీ ఎన్నుకోబడింది. 62 మంది వాలంటీర్లు సంఘం తరఫున పనిచేయడానికి ప్రతిజ్ఞ చేశారు. బియ్యం డిపో కొరకు మహజరుపై సంతకాలు పోగుచేస్తున్నారు.

పట్టణంలోకూడ మహజర్లపై విరివిగా సంతకాలు పోగుచేస్తున్నారు. కలెక్టరువద్దకు రాయబారం ఏర్పాటు చేయబడుతోంది.

ఎక్కడికి పోవాలి?

[illegible] ఈక్రింది విషయాలను తెలుపుతున్నారు:

[illegible] మొదటి తేదీనుండి విశాఖపట్నంలో జీవిత ప్రమాణం 202 అయిందని ప్రభుత్వ లెక్కలు స్పష్టపరుస్తున్నాయి.

[illegible] మైళ్ళ దూరంలో వున్న రామమూర్తిపేట, కంచరిపాలెం, [illegible]పేట, మొదలయిన గ్రామాలన్నీ విశాఖపట్నంమీదే ఆధారపడిఉన్నాయి. ఆహారపదార్థాల కరువుతో అలమటించిపోతున్న ఈ గ్రామాల ప్రజలమీద మొన్న 16 వ తేదీని మరో పిడుగుపడి నట్లయింది. యుద్ధావసరాలకోసం రామమూర్తిపేట, [illegible] ఇరుగుపొరుగు ఊళ్ళు, ఈ నెల 30 వ తేదీ [illegible] ఖాళీచేయాలని, అలా చేయకపోతే మూడేళ్ళ [illegible] వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. [illegible] వచ్చిన కరువుతో కటకటలాడుతున్న ఆ [illegible] ప్రజలకిప్పుడు కొంపకూడా కరువవుతోంది. ఎక్కడికి పోవాలో, ఎలాపోవాలో, ప్రభుత్వ ఉత్తరువేమీ తెలపదు. పోకపోతే శిక్షలు.

దేశాన్ని ఫాసిస్టుల బారినుండి కాపాడడానికి తమ ఇళ్ళను కూడా ఇచ్చివేయుటకు వీరు జంకరు. కాని, వారు కోరేదల్లా, యుద్ధం అయిపోయేవరకు ఉండడానికిళ్లూ చేయడానికి వృత్తి. ఈ కోర్కెలనే, ప్రజారక్షణ సంఘంద్వారా, మహజరురూపంలో కలక్టరుకి తెలుపుకున్నారు.

17 వ తేదీని ప్రజారక్షకసంఘం, కమ్యూనిస్టు కమిటీ, నాయకత్వాన 1200 గ్రామస్తులు 6 మైళ్ళు నడచి కలక్టరు బంగళాకు వెళ్ళారు. ఈ యాత్రలో పైడమ్మ అనే 60 యేళ్ళ స్త్రీ. 500 స్త్రీలను ఎంతో కట్టుదిట్టంగా నడిపించింది.

జిల్లాకలక్టరు తరఫున సబ్‌కలక్టరు మాట్లాడారు. కలక్టరు లేరని, ఆయన తప్పకుండా ప్రజలతో మాట్లాడేలా చేస్తానని సబ్‌కలక్టరు చెప్పాడు.

ప్రజలంక్షేమం గురించి ఆలోచించనినాడు, దేశరక్షణ సక్రమంగా సాగజాలదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ఈ 1200 ప్రజలకు తగిన సౌకర్యాలు కలిగించాలి

'వంటచేస్తున్నా, భోజనంచేస్తున్నా కట్టెదుట రాయలసీమ ప్రజలే -'

రాయలసీమ కరువునిధికి చోడవరంను డి (విశాఖపట్టణంజిల్లా) శ్రీమతి బంగారతల్లి తన చేతిగాజునమ్మి వందరూపాయిలు పంపారు. త్వరలో రాయలసీమ కరువు కమిటీని ఏర్పాటుచేసి దాని ద్వారా విరాళాలు వసూలుచేయమని కోరుతూ బంగారతల్లి ఈ దిగువ విజ్ఞప్తి పంపారు:

ఆంధ్రసోదరీమణులారా!

రాయలసీమలో కరువుబాధవల్ల ప్రజాకోటి పడుచున్న పలుకష్టములు. అచటి రైతుకూలీల ఇబ్బందులు ఆంధ్రపత్రిక, ప్రజాశక్తి, మొదలగు పత్రికలలో చూచిన తోడనే నామనస్సు కరిగి నీరైపోయింది వండుచున్నపుడు, భోజనముచేయుచున్నపుడు, రాయలసీమప్రజలు కన్నెదుట కట్టినట్లుగా వుంది; ఈ వంటపదార్థములు మనకా? లేక రాయలసీమ ప్రజలకా? అనే ఊహలు బయలుదేరినవి మన తోటి సోదర, సోదరీమణులు ఈవిధంగా బాధపడుచు, ఆకలిమంటలకు అలమటించుచు ఉండగా, మనము మూడుపూటలు భోజనం చేయడం ఎంత అక్రమం!

వెంటనే నాచేతి బంగారుగాజు నొకదానిని అమ్మి, రాయలసీమ ప్రజలకు అందచేయవలెనను ఉద్దేశంతో ప్రజాశక్తి సంపాదకులకు రు. 100 లు పంపించితిని.

మనకు ప్రస్తుతం ఇదియే ముఖ్యమైన కర్తవ్యము. ఒకచేతికన్న రెండవచేతికి ఒక్కగాజు తక్కువవున్నంత మాత్రాన మరేప్రమాదం వాటిల్లదు మన అందము తగ్గదు మన మగవారు యింతమాత్రము[illegible] ఏమియు అనరు. వారికి నచ్చచెప్పవచ్చును. [illegible] విషయాల్లోకూడా మన కోర్కెను వారు విరాకరిం[illegible] మన ఒంటిమీదున్న బంగారంలో ఒక్కతులమునకు [illegible] మనకు అధికారము లేనియెడల, మనము మోయుచున్న బంగారమంతయు వారిసొత్తువు బంగారంకన్న మరేమియును గానేరదు

మన ఆభరణములయొక్క ఉద్దేశములు రెండు:

1. శృంగారమునకు, 2 కరువుకు పనికివచ్చుటకు.

మన తోటి సోదర సోదరీమణులైన రాయలసీమ ప్రజలు, మనం, వేరుగా భావింపగూడదు

దైవసృష్టిలో సుఖదుఃఖములు, కష్టసుఖములు, కావడికుండలు వంటివి.

నేడు రాయలసీమ ప్రజలు కరువుబాధ భరించుచున్నారు.

రేపు మనకే అకరువు వచ్చునేమో—ఎవరు చెప్పగలరు? అప్రకారం వచ్చినయెడల మనలను కనిపెట్టి సహాయపడువారు దగ్గరవారు. రాయసీమ ప్రజలేన[illegible] బాగాగుర్తించదగ్గ విషయము.

ఇట్లు,
మీ సోదరి
పంకాయల బంగారతల్లి,

ఇవీ - అవీ

మద్రాసుప్రభుత్వం ప్రకటించిన జమీందారీ రైతుల మరమ్మతుబిల్లును బలపరుస్తూ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ వారు సూచించిన సవరణంతో వెంటనే శాసనం చెయ్యాలని, యీనెల పదోతారీఖున యేకాంబ్రపుప్పములో సమావేశమైన పుత్తూరుతాలూకా రైతుసంఘంవారూ, 12 వ తేదీన ఉబ్బగుటూరులో సమావేశమైన గన్నవరంతాలూకారైతుసంఘంవారూ, తీర్మానించారు.

ఎరువులకు అప్పులు

[illegible]	[illegible]	[illegible]	భూమి		చెల్లించు భూమి శిస్తు (నీటి తీరువ మినహా)	ఎంత అప్పు కావాలి	ఎందుకొరకు		భూమి సొంతమా కౌలుకు	భూస్వామి లేక మరొక రైతుహామీ	రైతుసంతకం
			[illegible]	[illegible]			[illegible]	[illegible]			

పంటల్ని ఎక్కువగా పండించటంకోసం మద్రాసు ప్రభుత్వం రైతులకు ఎరువుల నిమిత్తమై వడ్డీ లేకుండా అప్పులు మంజూరు చేస్తోంది. ఈ సంవత్సరం కృష్ణాజిల్లాకు మూడులక్షల యాభై రూపాయలు శాంక్షన్ చేశారు. రైతు చెల్లించే భూమిశిస్తుకు (నీటిశిస్తు మినహాయించి) 15 రెట్లు అప్పుయిస్తారు, కాని ఆశిస్తు 50 రూపాయలకు మించి యివ్వబడదు రొక్కపూర్వకంగాగాని, లేక ప్రభుత్వమే ఎరువులు తెప్పించి లాభాలు చూచుకోకుండా గాని, సప్లయి చేస్తారు.

కాబట్టి రైతులంతా యీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. స్థానిక రైతుసంఘాలూ, వర్కర్లూ యీ విషయంలో తీవ్రకృషి చేయాలి.

పై పట్టికలో తెలిపిన విధంగా అన్ని వివరాలతో గ్రామంలో అప్పులు కావలసిన రైతులచే ఒక కాగితంపై సంతకాలుపెట్టించి డిమాన్‌స్ట్రేటరుకు ఇవ్వాలి. ఒకే కాగితంపై వ్రాసుకొని, ఎంతమంది చేతనైనా పూర్తిచేయించవచ్చు. ఈ వివరాలు, ఏతప్పులూ లేకుండా నిజాయితీవియై వుండాలి. అప్పుగోరు కౌలుదారుడు, భూమిలేనివారైనా, ఇల్లుగాని ఉన్న అసామియని గ్రామాధికారులు సర్టిఫైచేసిన చాలును

చిత్తూరు జిల్లా రైతుసంఘ సమావేశం

4-5-43 తేదీని చిత్తూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం మదనపల్లిలో జరిగెను. గత మీటింగులో నిర్ణయింపబడిన కార్యక్రమము. కోటాను పర్చించి తిరుగ కొత్త కోటాలు నిర్ణయించుకొన్నారు.

దేవస్థానం సెటిల్‌మెంటు వెంటనే జరగాలని, అందువల్ల రైతులను బాగా సమీకరించాలని. పూర్తిగా ఆహారము దొరక్క అవస్థపడుతున్న పుంగనూరు తాలూకాలో ఎక్కువగా ఆహార కమిటీలు, డిపోలు పెట్టాలని తీర్మానించారు.

జిల్లా రైతుసంఘ కార్యాలయము తిరుపతినుండి మదనపల్లికి మార్చుటకు తీర్మానించబడెను.

నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుసభ

ఈనెల 8,9,10 తేదీలలో పండితవిల్లూరు గ్రామంలో నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుల సమావేశం జరిగింది కామ్రేడ్స్ సూరపరాజు, మీరా, గోపాలంగార్లు వరుసగా అధ్యక్షత వహించి కార్యక్రమం చక్కగా సాగించారు. రాష్ట్రకమిటీ తరఫున రామస్వామి, జిల్లా కమిటీతరఫున శెట్టి, సభలో పాల్గొన్నారు.

కాన్ఫరెన్సుకు రొఖ్ఖం జమ 141-15-9, ఖర్చులు 81-2-9

(3 వ పేజీ తరువాయి) బలమైన స్వతంత్ర పోలండును నిర్మించాలనే సోవియట్‌యూనియన్ కోరుతూంది.

(2) విజయానంతరం పోలండు – సోవియట్ దేశాలు మిత్రదేశాలుగా వుంటాయని, పోలిష్ ప్రజలు కోరితే జర్మనీ దురాక్రమణకు వ్యతిరేకంగా పరస్పర సహాయసంధి చేసికోవచ్చును.

ఆనికూడ కామ్రేడ్ స్టాలిన్ హామీ యిచ్చారు. సోవియట్ ప్రభుత్వం కోరేదల్లా పోలిష్ ప్రభుత్వం తన బుద్ధితక్కువ పంథాను వదలి 1941 జూలైలో చేసికొన్న సంధిని అమలు జరపాలని మాత్రమే. అందుచే తాత్కాలికంగా సంబంధాలు త్రెంచుకొంది. ప్రపంచ ప్రజలకు, పోలిష్ ప్రజలకు, పోలిష్ ప్రభుత్వం ఏవిధంగా నాటుగా హిట్లరు ఏజంటుగా పనిచేస్తూందో రుజువు చేసింది. ప్రపంచ ప్రజల ప్రయోజనాలను ఈ ద్రోహులకుట్రలనుండి కాపాడ పూనుకొంది.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Beswada

నేటి సమాజ జీవనంలో ప్రజారక్షకదళాల ఆవశ్యకత

వాటి నిర్మాణం, కర్తవ్యాలు

కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య

ఆహారపదార్థాల కరువు దేశమంతటా వ్యాపించింది. అరాజకం వచ్చేటంత దుర్భర జీవన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశంలో ఏమూలచూచినా దోపిడీలు, లూటీలు, జరుగగల అవకాశాలున్నాయి. ఏ డిపోవద్ద చూచినా ప్రజలు తమలో తాము దెబ్బలాడుకోవడం. ఏపట్టణంలో చూచినా పేదలు వేల ప్రజలు, దిక్కులేని దీనులు దారులలో శవములుగా మారిపోవడం జరుగుతూంది. జాతి ఐక్యత ఒక్కటే జాతీయక్షేమానికి మార్గమని అలమటిస్తున్న యీ రోజులలో, దేశమంతటా జరుగుతున్న యీ అరాచకాన్ని, దోపిడీలను, లూటీలను ప్రోత్సహించే ప్రస్తుత పరిస్థితులను, అవలోకనచేస్తే నేటిపరిస్థితుల్లో ప్రజారక్షణదళం యొక్క అవసరం స్పష్టమవుతుంది. జాతి అంతటినీ ఆవరించి, అధోగతికి ఈడ్చుకుపోతున్న యీ ఆహారపదార్థాల కరువు మంచి అవకాశాలుగా తీసుకొని, జాతీయ విచ్ఛిన్నానికి లూటీలను, బందిపోట్లను, స్వతంత్రపోరాటం పేరుతో లేవదీస్తున్న వంచమాంగదళం యొక్క విచ్ఛిన్న ప్రయత్నాలనుండి, జాతిని కాపాడడానికి, శక్తివంతమైన జాతీయ సైన్యంగా ప్రజారక్షణ దళాన్ని స్థాపించలేకపోతే, దేశానికి, మానవజాతికి, జరిగే అవరోధకు బాధ్యులము మనమేననుసంగతి మరచిపోరాదు.

నిర్మాణమెలా వుండాలి

1. ప్రజారక్షణ దళ ఆదర్శాలను అంగీకరించి పని చేయనొప్పుకున్న ప్రతివ్యక్తిని సభ్యునిగాచేర్చుకోవాలి.

2. ప్రజారక్షణ దళ సభ్యులుచేరిన ప్రతి గ్రామంలోను దళాధిపతిని ఎన్నుకోవాలి.

3. తాలూకాలోని అన్ని దళాలను పని చేయించేందుకు తాలూకాకు దళ కమాండరును యేర్పరచాలి.

4. ఇదేవిధంగా జిల్లాకమాండరు, రాష్ట్ర కమాండర్లను యేర్పరచాలి.

5. ఎక్కువ దళాలు కల్గిన తాలూకాలలో అవసరాన్నిబట్టి ఎక్కువమంది కమాండర్లను యేర్పరచాలి.

6. ప్రతి స్థానిక దళంలోను విమానదాడి రక్షణ దళం, ప్రథమ చికిత్సదళం, ప్రత్యేకంగా వుండాలి. ఈ దళాలకు ఆయా విషయాలపై పూర్తి శిక్షణ యివ్వాలి.

7. ప్రత్యేక సమావేశ, కాన్ఫరెన్సులకు గాని, [illegible] ఆగ్రామం వదలి వచ్చినప్పుడు, [illegible] దళాలు ఆయాదళాధిపతుల నాయకత్వం క్రింద నడవాలి. అంటే, దళాలకు శాశ్వత పతాధిపతులు వుండాలి.

ప్రజారక్షణదళాల కర్తవ్యాలు

స్థానిక ఉత్సవాలలో

స్థానికంగా అప్పుడప్పుడు వుత్సవాలు, పుణ్యతీర్థాలు, జరుగుతుంటాయి. అక్కడ అనేక వేలమంది ప్రజా సామాన్యం ప్రోగవుతుంది. వీరందరిని కట్టుబాటు చేసే వాళ్లు ఎవరూ వుండనందువల్ల, అనేకరకాలయిన అగచాట్లు కల్గుతూవుంటాయి. పసిపిల్లలు తప్పిపోయి ఎంతోమంది తల్లులు బాధపడుతుంటారు. ఒత్తిడిలో పడి నలిగి, తొక్కిసలాటల్లో పడిపోయేవాళ్లు; నగలు పోయి యిబ్బందిపడేవాళ్లు; అనేకమంది ప్రత్యక్షమవుతారు. [illegible] రోడీల స్వైర్యవిహారం, జేబుదొంగల [illegible] ప్రజలకు ఎంతో బాధకరంగా వుంటాయి. సముద్రస్నానాలు మొదలైన వుత్సవాల్లోతే కొందరు మునిగిపోవడం మొదలయిన ఎన్నో ప్రమాదాలు జరుగుతూవుంటాయి. ప్రజారక్షణదళం గనుక వున్నట్లయితే వీటన్నిటినుండి ప్రజలను కాపాడవచ్చు. ఈవిధంగా కృష్ణాజిల్లా (కొష్ణా) కొండపల్లిల (గుడూరు) వుత్సవంలో పనిచేసిన వాలంటీర్లు ఎంతో ప్రశంసాపాత్రులయ్యారు. ప్రజల ఆదరణ లభిస్తుంది.

యుద్ధభీతిని తొలగించుటలో

ప్రజలలో యుద్ధభయాన్ని ఎక్కువగా ప్రబలింపచేస్తుంటారు, పంచమాంగదళ సభ్యులు, వారి స్వప్రయోజనాల కొరకు. ప్రజలు భీతిగొని, తమ తమ స్థావరాలు వదలి పారిపోతే శత్రువుకు తేలికవుతుంది. ప్రజలలో వుండే ధైర్యస్థైర్యాల స్థాయినిబట్టి శత్రువు యొక్క జయాపజయాలు ఆధారపడి వుంటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అందుకనే ప్రజలలో యుద్ధభీతిని రేకెత్తించడానికి తీవ్రప్రయత్నాలు చేస్తారు. పంచమాంగదళ సభ్యులు. కాని, ఆ ప్రయత్నాలలో వారిని నెగ్గనివ్వకుండా చేసి, రానున్న ప్రమాదాన్నుండి ప్రజలను, దేశాన్ని కాపాడవలసిన బాధ్యత మనమైన వుంది. అందుకని మన ప్రజారక్షణదళం, ప్రజలలో యుద్ధభీతిని తొలగించడానికి నిరంతరకృషి చేయాలి. పంచమాంగదళ ప్రచారాన్ని నిరుపయోగ పరచాలి. ఎక్కడయినా విమానదాడి జరిగినప్పుడు ప్రజలు కంగారుపడి పోకుండా, కట్టుబాట్లతో పోవాలనీ, అనవసరంగా కంగారుపడి, బిక్కు కాందిశీకులు కాగా చచ్చిపోరాదనీ, బోధించాలి. అవసరమయితే కట్టుబాట్లతో పట్టణం ఖాళీచేయించాలి. కంగారుపడకుండా ప్రజలను కంట్రోలుచేయాలి. ఇదంతా నేటినుండి జరుగుతున్న పంచమాంగదళ విషప్రచారాన్ని ఎదుర్కోవడంలోను, ప్రజలలో యుద్ధభీతిని తొలగించి ధైర్యం నెలకొల్పడంలోను, చేయు తీవ్రకృషిపై ఆధారపడుతుంది.

విమానదాడి రక్షణలో

విమానదాడి రక్షణ సూత్రాలు నేర్చుకున్న యూనిట్ ప్రతిదళంలోను వుంటుంది. కాని, సాధారణ నియమాలు అందరికి తెలిసివుండాలి. ఇందుకు నిపుణత్వం సంపాదించిన యూనిట్ ప్రజలలో, ప్రమాదసమయాల్లో విమానదాడిరక్షణ నియమాలనుగురించి బోధించాలి. ప్రతిదళం తన ప్రాదేశంలో వున్న ప్రజాసామాన్యానికంతటికి, విమానదాడి జరిగినప్పుడు తీసుకోవలసిన సాధారణ జాగ్రత్తలు నేర్పగలిగి వుండాలి. అంతేగాకుండా, ప్రమాదసమయంలో ప్రజలను కంట్రోలు చేయగలిగి వుండాలి. అంటే, ప్రజలచేత విమానదాడి నుండి తమ్మురక్షించు ప్రజాసేవకులుగా గుర్తించబడి వుండాలి. యుద్ధప్రమాదం నెత్తిమీద కొచ్చేవరకు గమనించలేకపోవడం వల్ల మన ఏ. ఆర్. పి. ప్రదానికి ప్రజలు ప్రాముఖ్యత అంతగా యివ్వరు. కాని, ప్రతిగ్రామంలోను నిపుణత సంపాదించిన మనదళం ప్రదర్శనాలు జరిపితే చాలమంది ప్రజలు ఆయా సూత్రాలను గమనిస్తారు. చాలమంది వుత్సాహపడి నేర్చుకోవడానికి తయారవుతారు. అందువల్ల, ముందు ప్రతిదళం, ఏ ఆర్. పి.లో నిపుణతగల ఒకయూనిట్‌ను తయారుచేసికోవాలి. ఈ యూనిటే ప్రతిదినం ప్రజలకు విమానదాడి రక్షణ నియమాలు వుపన్యాసాల ద్వారాను, ప్రదర్శనాల ద్వారాను, నేర్పాలి. పట్టణాలలోను పట్టణ చుట్టుపక్కల గ్రామాలలోను, రైల్వేరోడ్ల ప్రక్కల గ్రామాలలోను, విమానాశ్రయాల చుట్టుపక్కల గ్రామాలలోను, ఈ ప్రచారాన్ని కేంద్రీకరించాలి.

ప్రథమ చికిత్సలో

పల్లెటూళ్ళలో సాధారణంగా దెబ్బలు తగిలినపుడు, పడవలలో కాళ్ళు చేతులు బెణికినపుడు, ఏవైనా చిన్న చిన్న గాయాలు తగిలినప్పుడు, వళ్ళు కాలినపుడు, స్పృహతప్పి పడిపోవునపుడు, నీళ్ళలో మునిగిపోవడం సంభవించినప్పుడు, మోటువైద్యాలు చేసి అసలు అవయవాలకే ప్రమాదం తెచ్చిపెట్టడం ఎన్నోచోట్ల జరుగుతుంటుంది. ప్రతివూళ్ళోను డాక్టర్లు వుండడం అసంభవం గనుక, యీ మోటువైద్యాలు ఎన్నో ప్రమాదాలు కలుగజేసినా, తిరిగి ఆ వైద్యులే దిక్కౌతుంటారు. మన ప్రజారక్షణ దళం గనుక ప్రథమచికిత్సలో కొంతమంది నిపుణులను తయారుచేసినట్లయితే, ప్రజలను ఈ ప్రమాదాన్నుంచి కాపాడవచ్చు. ఇది ప్రతిరోజూ జరిగే విషయం. ప్రజారక్షణదళం పరుసుగట్టి ప్రతి గ్రామంలోను ప్రథమచికిత్సయందు నిపుణతగల ఒక యూనిట్‌ను తయారుచేస్తే, ప్రజలు చేయూత నివ్వడమే గాక, ప్రజారక్షణ దళాభివృద్ధికికూడ ఎంతో తోడ్పడతారు. ఈ దళాలు యుద్ధ సమయాల్లో చాల ప్రముఖపాత్రను నిర్వహించగలవు. ఎంత ఎక్కువమందికి యీ శిక్షణయిస్తే అంత ప్రజలకు సేవ చేయగల్గుతాము. యుద్ధసమయాల్లో సైనికులేగాక, ప్రజలుకూడ అనేక రకాలుగా బాధపడతారు. అనేకమందికి గాయాలు తగులుతాయి. ఆ సమయాల్లో ప్రజారక్షణదళంలోని యీ యూనిట్‌కి తీరనిపని వుంటుంది. ప్రజలకు అత్యవసరమయినదికూడ అవుతుంది యీ యూనిట్.

మంటలనుండి కాపాడడంలో

ప్రజారక్షణ దళాల కార్యక్రమంలో మంటనార్పే కార్యక్రమం ముఖ్యమైనవాటిల్లో ఒకటి. కేవలం విమానదాడి సమయాల్లోనేగాక, మామూలు సమయాలలో అనేక పర్యాయాలు అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. యీ ప్రమాదాలవల్ల ఎన్నో నష్టాలు కూడా సంభవిస్తుంటాయి. అయినను తేలిక మార్గాలు తెలియక, అలాగే ప్రజలు బాధపడుతుంటారు. క్రమశిక్షణలేకుండా వుండడంవల్ల, ఎంతమంది ప్రజలు వున్నను సకాలంలో మంటలను ఆర్పడం సాధారణంగా జరుగదు. కాని, మన ప్రజారక్షణ దళానికి మంటల నార్పడంలో శిక్షణయిస్తే క్రమశిక్షణతో, ఎంతోమంది ప్రజలు గుమిగూడి ఆర్పలేని మంటలను, ఆర్పవచ్చు. తక్కువలో, ఒకే ఒక స్టిరప్‌పంపుతో మన ఏ. ఆర్. పి దళం, తగులబడుతున్న కార్లుషెడ్డును సకాలంలో ఆర్పివేశారు. ప్రజలు ఆశ్చర్యపోయారు. కట్టుబాటుతో, నూతన పద్ధతులతో, ఆర్ప ప్రయత్నిస్తే ఎంతెంత మంటలనైనా తేలికగా ఆర్పవచ్చునని ప్రజలు గ్రహించారు. అలాగే, స్టిరప్ పంపుతో మంటల నార్పడం ప్రతిగ్రామంలోను ప్రదర్శనం జరిపి, ప్రజలలో విశ్వాసం కలిగిస్తే, తప్పక స్టిరప్‌పంపులు కొంటారు. లేదా పంచాయతీ బోర్డులద్వారా తెప్పిస్తారు. అవసరాలతో, మంటనార్పి ప్రమాదాలను తప్పించవచ్చును. ఇదే విమానదాడుల సమయంలో ఎంతో వుపయోగపడుతుంది.

అంటువ్యాధులు వస్తే

కొన్నికొన్ని సమయాలలో పల్లెటూళ్ళలోను, పట్టణాలలోను కూడ, కలరా మసూచికం, మొదలగు అంటువ్యాధులు వ్యాపించి, ప్రజలను ఘోర మరణానికి గురిచేస్తుంటాయి. ఈ వ్యాధుల విషయంలో ఎన్నో మూఢనమ్మకాలు ప్రజలలో వ్యాపించివున్నాయి. వ్యాధి నిర్మూలానికి జాగ్రత్తలు తీసుకొనేదానికి బదులు జాతరలు, కొలుపులు, జనపదంద్వారా వ్యాధులను వ్యాపింపజేస్తారు. ఇదంతా ప్రజలల్లోవున్న అజ్ఞానఫలితంగా జరిగేదే. ప్రజారక్షణదళం ఇలాంటి సమయాల్లో పూర్తిశ్రద్ధ తీసుకోవాలి. వ్యాధులకు నిజకారణాలు చెప్పి, దాని నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చేయాలి. ముందు ఆజాగ్రత్తలు ప్రజారక్షణదళ సభ్యులు తీసుకోవాలి. ఇలాంటి వ్యాధులు వ్యాపించినప్పుడు ప్రజలు భయపడి ఆరోగులయిండ్లకు పోరు. అప్పుడు మన ప్రజారక్షణదళం స్వయంగా వారికి సుశ్రూష చేయాలి. ఆరోగ్య శాఖవారిని తీసుకొనివెళ్ళి, ప్రతివ్యక్తికి యింజక్షనులు యిప్పించాలి. ఆ జబ్బు వ్యాపించని పేటలలో జబ్బులు రాకుండా, ముందుగానే టీకాలు వేయించుకోడం వగయిరా జాగ్రత్తలు తీసుకొనేలా ప్రజలను తయారుచేయాలి. కొన్నికొన్ని పల్లెటూళ్ళలో యీ అంటువ్యాధులవల్ల చనిపోయినవారిని స్మశానానికి తీసుకొనివెళ్ళేందుకు కూడ మనుష్యులురారు. అప్పుడు మన ప్రజారక్షణదళం అలాంటివారికి అండగా నిల్వాలి. ఈ విధంగా చేస్తే, యీ వ్యాధులనుండి రక్షించడమేగాక, ప్రజలను మూఢనమ్మకాలనుండికూడ రక్షించవచ్చును.

దేశాన్నంతటినీ ఆవరించియున్న ఆహారపదార్థాల కరువులో ప్రజారక్షణ దళం నిర్వర్తించవలసిన కర్తవ్యాలు చాల వున్నాయి. అసలు యీ కరువుకు మూలకారణాలు ప్రజలకు విపులంగా బోధించాలి. వర్తకులు ఆహారపదార్థాలను దాచుకోవడంవల్లను; ప్రభుత్వ అసమర్థతవల్లను యీ కరువు వచ్చిందనే విషయం ప్రజలకు తెలపాలి. అంతేగాక, ప్రభుత్వంపైననే ఆధారపడకుండా, స్వయంగాకూడ ఆహారసమస్యా పరిష్కారానికి పూనుకోవాలి. ముందు వర్తకులు దాచుకున్న ఆహారపదార్థాలను వెలికి బయటపెట్టాలి. ప్రజలు ఆహారకమిటీలను స్థాపించుకొని, ఆహారపదార్థాల సప్లయి పొందేలా చేయడానికి తీవ్రమయిన ఆందోళన చేయాలి.

ప్రభుత్వం ప్రారంభించిన కమ్యూండీరింగువిధానం వల్ల ప్రజలకు సంభవించు కష్టనష్టాలను విపులంగా చెప్పి, ఆహారకమిటీలు పెట్టుకొని స్వయంగా తామే ఆ గ్రామంలో పండిన పంటలు, ఆ గ్రామప్రజల సంవత్సర గ్రాసానికి కావలసిన మొత్తం, వివరాలతో లెక్కలు తయారుచేసి, మిగిలిన ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మునట్లుగా ప్రజలను తయారుచేయాలి. ఈవిధంగా ముందుగా ప్రజలు తయారుగాకుంటే, ఉద్యోగులతప్పుడు లెక్కలవలన ఎన్నో రకాలయిన యిబ్బందులు వస్తాయని ప్రజలకుచెప్పి ఆహారకమిటీలు పెట్టించాలి.

పట్టణాలలో

పట్టణాలలో చౌక డిపోలకొరకు ప్రయత్నాలు చేయాలి. ఇంతవరకు డిపోలు పెట్టనిచోట్ల ముందు డిపోల అవసరాన్నిగూర్చి ప్రచారం చేయాలి. ప్రభుత్వంవద్దకు రాయబారాలు తీసికొని వెళ్ళాలి. డిపోలు పెట్టినచోట్ల అవసరాలను గురించి ప్రజల లెక్కలు తయారుచేసి, వాటిప్రకారం ఎక్కువ డిపోల కొరకు ఆందోళన చేయాలి. డిపోలను సరిగా నడపని చోట్ల, ఆచోట్లను ప్రజలలో ప్రచారంచేసి, సక్రమంగా నడిచేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళాలి. అంతేగాకుండా రేషన్ కార్డు పద్ధతి కొరకు ప్రయత్నాలు చేయాలి. ఈ ప్రయత్నాలు చేయడానికిముందు ప్రజలలో ఎన్ని కుటుంబాలకు, ఎంతెంత ఆహారపదార్థాల మొత్తం కావాలో లెక్కలు తయారు చేయాలి. ఆ లెక్కలసహాయంతో కార్డు పద్ధతికొరకు ఆహార కమిటీలద్వారాను, ప్రజలను రాయబారాలు తీసికొని వెళ్ళడంద్వారాను, ప్రయత్నించి సాధించాలి. ఒక్క బియ్యంకొరకే కాక, మిగిలిన పదార్థాలుకూడ సప్లయికావాలని ఆందోళన ప్రారంభించాలి. [illegible] విషయంలో ముఖ్యమైన శ్రద్ధ తీసుకోవాలి. కొన్నిచోట్ల డిపోలవద్ద వర్తకులు ఏదో రకంగా అల్లరిజరిపి డిపోలు కట్టివేసేందుకు ప్రాగుబోతులను వుపయోగిస్తుంటారు. అందుకు కావలసిన ఆరవాహ్యాన్ని ప్రజలకు వచ్చచెప్పి, అల్లరిలేకుండా వరుసల్లో నిలబడటం అలవాటుచేయాలి. అట్లు నిల్వటంద్వారానే ఎక్కువమందికి బియ్యం వస్తాయని నచ్చచెప్పాలి.

మాగాణి ప్రదేశాల్లో

ఆహారపదార్థాల కరువును గురించి ప్రచారం చేయాలి. ఆహారపదార్థాలు ప్రతియింట్లోను నిల్వచేసికొనేలా చూడాలి. కూలీలకు కరువు సమయంలో వుపయోగపడేందుకు ధాన్యాన్ని చందాలరూపంగాను, అప్పురూపంగాను ప్రోగుచేయాలి. ప్రభుత్వం అమలు పరుస్తున్న కమ్యూండీరింగు పద్ధతివలన కలిగే నష్టాలను గూర్చి చెప్పి, వాటిని నివారించుకోడానికి ఆహార కమిటీలు పెట్టించి, లెక్కలు తయారుచేయించాలి. కిరోసిన్ పంపకంలో శ్రద్ధతీసుకోవాలి.

మెట్ట గ్రామాల్లో

ఆహారపదార్థాలు కొరతగావున్న గ్రామాలలోనుండి ఇతర గ్రామాలకు ఎగుమతి గాకుండా చూడాలి. కిస్తులబాకీక్రింద ఆహారపదార్థాలు జప్తుచేయబడకుండా చూడాలి. తమ గ్రామానికి సంవత్సరగ్రాసానికి అవసరమయిన ఆహారపదార్థాల మొత్తాన్ని లెక్కలు తయారుచేసి, ఆ మొత్తాన్ని సప్లయిచేయవలసిందిగా ప్రభుత్వంపై ఆందోళన చేయాలి.

ముగింపు

పై కార్యక్రమం అమలుపరచినట్లయితే, ప్రజారక్షణదళంలో స్త్రీలను కూడ చేర్చుకోవాలి. స్త్రీలను ప్రత్యేకదళాలుగా పెట్టి స్త్రీదళాధిపతులనే పెట్టాలి. యూనిఫారం వేసుకోవాలనే నియమం పెట్టకూడదు. బాడ్జీలు మాత్రం పనిలోకి వచ్చేటప్పుడు ప్రతి యువకుడు తన ఎడమచేతి భుజంపై ధరించాలి.

END OF ISSUE